RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 333 శనివారం 05 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా ?




- కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్
- రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ
- ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని మండిపాటు
- ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య
- ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోంది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా


- ఎల్బీస్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ విజయభేరీ సభ
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో ప్రజల వద్దకు వెళ్లాలనిసూచించిన ఖర్గే
- కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామన్న సీఎం
- వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం
- 100లో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రభుత్వం తరపున ప్రచారకర్తలుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు.వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగబోతున్నాయని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలవబో తున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాయని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని ప్రకటిం చారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.తన ప్రసంగంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నేతలను, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన - మిగతా 2 లో

## సరిహద్దులో భారత్‌కు ముగ్గురు శత్రువులు

- భారత డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్
- ఆపరేషన్ సిందూర్ వేళ పాక్‌కు డ్రాగన్, టర్కీల సైనిక సాయం
- చైనా ఆయుధాలకు లైవ్ ల్యాబ్‌లా పాక్
- ఫిక్కీ సదస్సులో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యలు




భారత్‌కు ఒక సరిహద్దులో ఏకంగా ముగ్గురు విరోధులు ఉన్నారని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సామర్థ్యాల పెంపు, నిర్వహణ సహకారం) లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. బార్డర్‌లో ఎదురుగా పాకిస్థాన్ కనిపిస్తున్నప్పటికీ, దాని వెనుక - మిగతా 2 లో

## తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

- విజయ్ ని సీఎం అభ్యర్థిగా ఎంపిక చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ
- తమ పార్టీదే గెలుపంటూ పార్టీ నేతల ధీమా
- ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్న విజయ్
- 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం




## కొత్త రోడ్లు వస్తున్నాయి ఒకసారి వేస్తే 8 ఏళ్లు గ్యారంటీ!

- ఏపీలో తొలిసారిగా డానిష్ ఫైబర్ తారు రోడ్డు
- విజయవంతమైతే దశ తిరిగినట్లే !
- ప్రయోగాత్మకంగా కిలోమీటర్ మేర రోడ్డు
- డెన్మార్క్ నుంచి వచ్చిన టీమ్?
- ప్రయోగాత్మకంగా బనగానపల్లెలో డానిష్ ఫైబర్ టెక్నాలజీతో రోడ్డు
- నరకప్రాయంగా మారిన రోడ్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే అనూహ్య మార్పులు



గత ఐదు సంవత్సరాల వైఎస్సార్సీపీ పాలనలో గుంతలు, గతుకులతో నరకప్రాయంగా మారిన రోడ్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే అనూహ్య మార్పులను తీసుకొని వచ్చింది. దేశంలోనే నాణ్యమైన రహదారుల కల్పనకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్?రెడ్డి ఆధ్వర్యంలో మెరుగైన సంస్కరణలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఏపీలోనే తొలిసారిగా డానిష్ తారు ఫైబర్? రోడ్డు నిర్మాణాన్ని కర్నూలు జిల్లాలో చేపట్టారు.ఉమ్మడి కర్నూలు జిల్లా బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని సంజామల మండల కేంద్రం సమీపంలో రాష్ట్రంలో మొదటిసారిగా డానిష్ తారు ఫైబర్‌తో కలిపిన తారు రోడ్డు నిర్మాణాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రోడ్డును ముందుగా ఒక కిలోమీటర్ వరకు వినియోగిస్తామని వెల్లడించారు. అనంతరం నిపుణుల సలహా తీసుకొని పరీక్షలు నిర్వహించి - మిగతా 2 లో

## తెలంగాణతో సఖ్యతతోనే ముందుకు సాగుతాం

- జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చిన నారా లోకేశ్
- రూపాయికే కాగ్నిజెంట్‌కు 21 ఎకరాల భూమి కేటాయింపు
- 99 పైసలకే టీసీఎస్‌కు స్థలం.. భారీగా ఉద్యోగాల కల్పన
- మూడు రాజధానుల ప్రతిపాదనను ప్రజలు తిరస్కరించారు
- తెలంగాణతో సఖ్యతకే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టీకరణ
- 'రెడ్ బుక్' ఆధారంగా అక్రమార్కులపై చర్యలు తప్పవని హెచ్చరిక



తమ ప్రభుత్వం తెలంగాణ నుంచి ఏదీ దొంగిలించడానికి రాలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని స్పష్టం చేశారు మంత్రి నారా లోకేష్ . నీటి వృధాను అరికట్టి, ప్రతి చుక్కను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులు నిర్మించడం ముఖ్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏపీకి ఎలాంటి అభ్యంతరం లేదని పునరుద్ఘాటించారు.తెలంగాణతో నీటి వివాదాలపైనా నేపథ్యంలో ఆయన నేడు జాతీయ మీడియాతో మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రంతో సఖ్యతతో నే ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఏమైన అపోహలుంటే ఇరు రాష్ట్రాల నేతలు చర్చలు ద్వారా - మిగతా 2 లో

## తాటాకు చప్పుళ్లకు భయపడం



- 2029లో మీరెలా వస్తారో చూస్తాం
- వైసీపీకి పవన్ వార్నింగ్
- మార్కాపురంలో రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన
- రంపాలు, కత్తులంటూ బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ
- గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం ఆలోచనలు ఉన్నాయని ఆరోపణ
- సామాన్యులను భయపెడితే సహించేది లేదని తేల్చిచెప్పిన పవన్

రంపాలు తెస్తాం, కుత్తుకలు కోస్తాం వంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం, గుండాయిజం చేయాలన్న ఆలోచనలు కనిపిస్తున్నాయని, సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తే మాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రకాశం జిల్లా మార్కాపురంలో శుక్రవారం రూ.1,290 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న రక్షిత తాగునీటి పథకానికి ఆయన - మిగతా 2 లో

## చంద్రబాబు లేకపోతే ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దలేం




- తనకు పోరాడే శక్తి ఉన్నా.. అనుభవం లేదు
- పార్టీ, కూటమి కంటే
- ప్రజలే ముఖ్యం
- 15 ఏళ్లు సుస్థిర పాలన ఇస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని చంద్రబాబు పేర్కొన్నారు
- 15 ఏళ్ల పాటు కూటమి ఉండాలని కోరుకుంటు న్నానన్నారు
- రాష్ట్ర డిప్యూటీ సీఎం
- పవన్ కల్యాణ్

## మొదటిపేజీ తరువాయి

# తాటాకు చప్పుళ్లకు భయపడం




శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వైసీపీ నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ప్రస్తుతం 11 సీట్లు గెలిచిన మీకు మేం గౌరవం ఇస్తున్నాం. మా పాలనలో ఏమైనా తప్పులుంటే చెప్పండి, సరిచేసుకుంటాం. అంతేగానీ, బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం" అని అన్నారు.గతంలో వైసీపీకి 151 సీట్లు వచ్చి, తాను రెండు చోట్లా ఓడిపోయినప్పుడే ధైర్యంగా నిలబడి పోరాడామని పవన్ గుర్తుచేశారు. "అలాంటి మమ్మల్ని ఎదుర్కోవడానికి ఎంత దమ్ము కావాలో ఆలోచించండి. ఇప్పుడు 2029లో మా అంతు చూస్తామంటున్నారు. అసలు అప్పటికి మీరెలా అధికారంలోకి వస్తారో మేమూ చూస్తాం" అంటూ సవాల్ విసిరారు. తనకు వైసీపీలో ఏ ఒక్కరిపైనా వ్యక్తిగత కక్షలు లేవని, కానీ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు.

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?



కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

# చంద్రబాబు లేకపోతే ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దలేం



సీఎం చంద్రబాబు నాయుడు లేకపోతే ఆర్థిక పరిస్థితి చక్కదిద్దేవాళ్లు ఉండరని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మార్కాపురం పర్యటనలో రాష్ట్రాభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ పార్టీ, కూటమి కంటే ప్రజలే ముఖ్యమని చెప్పారు. తనకు అనుభవం లేదని.. ఆయన వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. 15 ఏళ్లు సుస్థిర పాలన ఇస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. లేకపోతే ఆర్థిక పరిస్థితి చక్కదిద్దేవాళ్లు ఉండరన్నారు. తనకు పోరాడే శక్తి ఉన్నా.. అనుభవం లేదన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు కూటమి ఉండాలని కోరుకుంటు న్నానన్నారు. అన్ని వేళ్లు ఒకలా ఉండవని, కానీ అన్ని వేళ్లూ కలిస్తేనే పిడికిలి అవుతుందన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

# తెలంగాణతో సఖ్యతతోనే ముందుకు సాగుతాం

### మొదటిపేజీ తరువాయి



పరిష్కరించుకుంటారని తెలిపారు.

**మోడీనే స్ఫూర్తి ..**

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు చేపట్టిన కార్యక్రమాల గురించి లోకేష్ మాట్లాడుతూ, . ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టాటా మోటార్స్‌కు రూపాయికే భూమి కేటాయించిన స్ఫూర్తితో, ఏపీలోనూ అదే తరహా విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా, దిగ్గజ సంస్థలకు నామమాత్రపు లీజు ధరలకు భూములు కేటాయిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు నారా లోకేశ్ వెల్లడించారు.రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని లోకేశ్ అన్నారు. ఇందులో భాగంగా, ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌కు కేవలం ఒక్క రూపాయి లీజుపై 21.31 ఎకరాల భూమిని కేటాయించామని తెలిపారు. ఈ సంస్థ విశాఖపట్నంలో రూ. 1,582.98 కోట్ల పెట్టుబడితో క్యాంపస్ ఏర్పాటు చేసి, 8,000 ఉద్యోగాలు కల్పించనుంది. అదేవిధంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు కేవలం 99 పైసలకే 21.16 ఎకరాలు కేటాయించగా, ఆ సంస్థ రూ. 1,370 కోట్ల పెట్టుబడితో 12,000 ఉద్యోగాలు సృష్టించనుందని వివరించారు. ప్రపంచంలోని టాప్ 100 ఐటీ కంపెనీలకు సైతం ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

**మూడు రాజధానులపై స్పష్టత**

గత ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల ప్రణాళికపై మంత్రి లోకేశ్ స్పష్టత ఇచ్చారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మూడు రాజధానుల విధానానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో వైఎస్సార్సీపీ ఒక్క సీటు కూడా గెలవకపోవడమే ఇందుకు నిదర్శనమని, ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖను ఐటీ హబ్‌గా, గ్లోబల్ కెమికల్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు, కొత్త విమానాశ్రయం, దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**'రెడ్ బుక్'.. దోషులపై కఠిన చర్యలు**

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై తన వద్ద ఉన్న 'రెడ్ బుక్' గురించి లోకేశ్ ప్రస్తావించారు. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశామని, దోషులు ఎవరైనా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. కాకినాడ పోర్టు వంటి ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం, భూకబ్జాలు వంటి ఉదంతాలను ఆయన ఉదహరించారు. తమ పార్టీ ఎన్నడూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదని, కానీ జగన్ రెడ్డి మాత్రం హింసను ప్రోత్సహించారని ఆరోపించారు.

# కొత్త రోడ్లు వస్తున్నాయి ఒకసారి వేస్తే 8 ఏళ్లు గ్యారంటీ!



### మొదటిపేజీ తరువాయి

సక్సెస్ అయితే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఈ విధానం అమలులోకి తెస్తామని తెలిపారు.

**ఏపీలో తొలిసారిగా డానిష్ ఫైబర్ రోడ్డు – విజయవంతమైతే దశ తిరిగినట్లే !**

ముఖ్యమంత్రి సహకారంతోనే సాధ్యం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ముందుగా బనగానపల్లె నియోజకవర్గంలో వినియోగిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఈ నిర్మాణంతో సుమారు 8 ఏళ్లపాటు రోడ్డు పాడవకుండా ఉంటుందని ఆయన వివరించారు.ఈ వినూత్న విధానాన్ని ఇక్కడ వినియోగించేందుకు డెన్మార్క్ దేశం నుంచి ప్రత్యేకంగా టెక్నాలజీ బృందం ఇక్కడికి వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. అందుకుగాను సుమారు రూ. 30 లక్షల వ్యయంతో కిలోమీటర్ మేర వీరే భరిస్తారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.సక్సెస్ అయితే రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి: ఇది విజయవంతం అయితే రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి విధానాన్ని అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు ఎప్పుడు నూతన టెక్నాలజీ తీసుకురావాలని చెబుతుంటారని అన్నారు. ఈ విధానం విజయవంతం అయితే ప్రభుత్వానికి రోడ్లపరంగా ఖర్చు తగ్గుతుందని అన్నారు. తద్వారా నాణ్యమైన రోడ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు."బనగానపల్లెలో ప్రయోగాత్మకంగా డానిష్ ఫైబర్ టెక్నాలజీతో రోడ్డును నిర్మిస్తున్నాం. డెన్మార్క్ దేశం నుంచి వచ్చిన ప్రత్యేక టెక్నాలజీ బృందం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ఇందులో భాగంగా ఒక టన్ను తారుకు గాను అరకిలో ఫైబర్?ను ఇందులో కలుపుతాం. దీని ద్వారా రోడ్లు పాడవకుండా మన్నికగా ఉండేందుకు దోహదపడుతుంది. అంతేకాకుండా కాంక్రీట్ ఏ విధంగా దృఢంగా ఉంటుందో అదే రీతిలో ఈ రోడ్డు ఉంటుంది. తద్వారా ప్రభుత్వానికి రోడ్లపరంగా ఖర్చు తగ్గుతుంది. నిపుణుల సలహాలు తీసుకున్న అనంతరం పరీక్షలు నిర్వహించి ఈ ప్రయోగం సక్సెస్ అయితే రాష్ట్రంలో గల మిగిలిన అన్ని ప్రాంతాల్లో సైతం ఈ విధానం అమలులోనికి తీసుకొస్తాం".గత ప్రభుత్వ హయాంలో వేసిన నాసిరకం రోడ్లు మూడేళ్లకే పాడైపోయాయని వాటికి కూడా ఇలాంటి విధానమే అనుసరించి ప్రజలకు నాణ్యమైన రోడ్లను అందిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రామచంద్ర వివేకానంద రెడ్డి స్థానిక ఆర్ అండ్ బి అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.


# సరిహద్దులో భారత్‌కు ముగ్గురు శత్రువులు

### మొదటిపేజీ తరువాయి

చైనా ఉందని ఆయన తెలిపారు. శుక్రవారం దిల్లీలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో 'న్యూ ఏజ్ మిలిటరీ టెక్నాలజీస్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో రాహుల్ ఆర్.సింగ్ ప్రసంగించారు.పాక్ వినియోగిస్తున్న సైనిక ఉత్పత్తుల్లో 81 శాతం చైనావే అని రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. భారత్‌తో సైనిక ఘర్షణ జరిగినప్పుడల్లా పాక్‌కు చైనా నుంచి అన్ని రకాల సాయం, సైనిక టెక్నాలజీ అందుతోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఓ వైపు భారత్, పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)లు చర్చలు జరుపుతుంటే, మరోవైపు భారత్ క్షిపణులు ప్రయోగిస్తున్న లొకేషన్ల సమాచారం చైనా నుంచి పాక్‌కు చేరిందన్నారు.

**చైనాకు లైవ్ ల్యాబ్‌లా మారిన పాక్**

చైనా తయారు చేస్తున్న కొత్తకొత్త ఆయుధాలు, నిఘా వ్యవస్థలకు లైవ్ ల్యాబ్‌లాగా పాక్ మారిందని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు. తమ ఆయుధాలను పాక్ గడ్డపై చైనా టెస్ట్ చేయిస్తోందని, ఇతర దేశాల ఆయుధాలతో పోల్చి చూసుకుంటోందని తెలిపారు. ఇటీవలే భారత్‌తో సైనిక ఘర్షణ వేళ తుర్కియే (టర్కీ) నుంచి కూడా పాక్‌కు కీలకమైన సైనిక సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు.



యుద్ధాన్ని మొదలుపెట్టడం సులభమేనని, కానీ దాన్ని కంట్రోల్ చేయడం మాత్రం కష్టతరమైన అంశమని రాహుల్ ఆర్.సింగ్ వ్యాఖ్యానించారు. భారత్ – పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చాలాపెద్ద మాస్టర్ స్ట్రోక్‌లా డీజీఎంఓల స్థాయి చర్చలు పనిచేశాయన్నారు.

**'ఆపరేషన్ సిందూర్' నేర్పిన పాఠాలు**

ఆపరేషన్ సిందూర్ నుంచి కొన్ని పాఠాలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ రాహుల్ ఆర్.సింగ్ అన్నారు. ఆపరేషన్ వేళ దేశ అత్యున్నత నాయకత్వం నుంచి స్పష్టమైన, వ్యూహాత్మక సందేశం అందరికీ అందిందని ఆయన చెప్పారు. కొన్నేళ్ల క్రితం వరకు ఉగ్రదాడులు జరిగితే భారత్ ఓర్చుకునేదని, ఇప్పుడు ఎప్పటికప్పుడు బలమైన సమాధానాన్ని ఇస్తోందన్నారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో దాడి చేసిందని తెలిపారు. ఈ ఆపరేషన్ కోసం మొత్తం 21 శత్రు టార్గెట్లను ఎంపిక చేయగా, వాటిలో 9 టార్గెట్లను అప్పటికప్పుడు ఫైనలైజ్ చేసి దాడులు మొదలుపెట్టామన్నారు. శత్రు టార్గెట్ల ఎంపిక, దాడి ఒకేరోజు జరిగాయని రాహుల్ ఆర్.సింగ్ చెప్పారు.భారత్‌లో మరింత విస్తారంగా గగనతల రక్షణ వ్యవస్థలను మోహరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈసారి ఆపరేషన్ సిందూర్ వేళ భారీ జనాభా ఉండే ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను అంతగా మోహరించలేకపోయామని, మరోసారి ఇలాంటి అంశంలో మనం సన్నద్ధంగా ఉండాలన్నారు.

**100 మందికిపైగా ముష్కరులు హతం**

ఏప్రిల్ 22న జమ్మూకశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది భారతీయ టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత్, పాక్ మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరిగాయి. మే 7న ఆపరేషన్ సిందూర్‌ను భారత్ మొదలుపెట్టింది. ఇందులో భాగంగా పాక్, పీఓకేలలోని 9 ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేసింది. దీంతో జైషే మహ్మద్, లష్కరే తైబా, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన 100 మందికిపైగా ముష్కరులు హతమయ్యారు.

# స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా



### మొదటిపేజీ తరువాయి

కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని.. కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్ నేతలు ఐకమత్యంతో పని చేస్తూ అపోహలను పటాపంచలు చేశారన్నారు.రైతు రాజ్యం ఎవరు తెచ్చారో ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం, చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి ఎవరొచ్చినా సరే.. మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. వారిని వ్యాపారవేత్తలుగా మారుస్తున్నాం.జనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలో కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామన్నారు.జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి.. అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు.గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు.

# తమిళనాట సీఎం అభ్యర్థిగా హీరో విజయ్

తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించింది.ఇటీవలే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఇది చాలా సీరియస్ వ్యవహారమని ఆయన అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.



# తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు జయంతి మరియు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ప్రముఖ వాలీబాల్ కోచ్ ఎస్ ఎస్ వి ప్రసాద్ , దొడ్డి కొమరయ్య గారి చిత్రపటానికి ట్రేడ్ యూనియన్ నాయకులు జె చంద్రశేఖర రావు గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ గారు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి వారిని ముప్పు తిప్పలు పెట్టారని అన్నారు. అల్లూరి సీతారామరాజు విప్లవకారుడుగా స్వాతంత్ర సాధన కోసం



మన్యం ప్రజలకు అండగా నిలచి బ్రిటిష్ పాలకులకు నిద్ర లేకుండా చేశారని చెప్పారు. బ్రిటిష్ పాలకులు అల్లూరి సీతారామరాజును కపటంతో మట్టుపెట్టారని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి మనకందరకు ఆదర్శప్రాయం అని చెప్పారు. దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరుడుగా నిలిచి తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేశారని అన్నారు. ఆనాడు నిజాం సర్కార్ కు తాబేదారులుగా ఉన్న దేశ్ముఖులు ప్రజలను దోపిడీ చేస్తూ పోయారని దానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడయ్యారని చెప్పారు. ప్రముఖ వాలీబాల్ కోచ్ ఎస్ ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు జాతీయ జెండా పింగళి వెంకయ్య వర్ధంతి కూడా ఉందని ఆయన గొప్ప స్వాతంత్ర పోరాట యోధుడని అన్నారు. కృష్ణమాచార్యులు గారు, శారద గారు, పార్థసారథి గారు, వెంకటేశ్వరరావు గారు ప్రసంగించారు. అధ్యక్షుడు యాదగిరిరావు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, నిజాం సర్కార్ కు వ్యతిరేకంగానూ ప్రజలందరినీ కుల మతాలకతీతంగా సమిష్టిగా నిలిపి పోరాటం సాగించారని, కానీ నేటి పాలకులు మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని అగ్నిగుండంగా మారుస్తున్నారని అన్నారు. ఆనాటి పోరాట యోదులను స్ఫూర్తిగా తీసుకొని, మతతత్వ శక్తులకు, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని చెప్పారు. అనంతరం సభ్యులందరూ పోరాటయోధుల చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాస్, కేకే ఉన్నికృష్ణన్, గౌసియా, శ్రీనివాసరావు, ఎం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**కార్మిక చట్టాల పరిరక్షణకై సామాజిక భద్రత**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పండు**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 4 :** కార్మిక చట్టాల పరిరక్షణ కై ఈనెల 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపునిచ్చారు.శుక్రవారం సీఐటీయు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ఉన్న రైస్ మిల్ ఇండస్ట్రీ వర్కర్స్ కరపత్రాలు, బుక్ లెట్స్ పంచుతూ ప్రచారం చేపట్టారు. సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా చేస్తున్నదని యాజమాన్యానికి కార్మిక వర్గాన్ని బానిసలుగా చేస్తుందని ఆరోపించారు.అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు , స్కీమ్ వర్కర్ల కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం చెల్లించాలని డిమాండ్



చేశారు.కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని గృహ ఆధారిత కార్మికులు ఆకర్షణ చెత్త సేకరించే వారు గృహ నిర్మాణ కార్మికులు, వలస కార్మికులు స్కీం కార్మికులు దుకాణంలో పనిచేసే వారు, లోడింగ్ అన్లోడింగ్ , బీడీ , గీతాలు రిక్షా కార్మికులకు ఆటో డ్రైవర్స్ తదితర రంగాల కార్మికుల పేర్లు నమోదు చేయాలని పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దించాలని బోనస్ ప్రావిడెంట్ ఫండ్ యొక్క చెల్లింపు అర్హతపై అన్ని సీలింగ్లను తొలగించాలని తెలిపారు. గ్రాడ్యుటి మొత్తాన్ని పెంచాలని ధరల పెరుగుదలను నియంత్రించాలని ఆహార మందులు వ్యవసాయ పనిముట్లు ఎరువులు ,యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్టి తొలగించాలని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ పై పెట్రోలు ఎక్సైంజ్ పనులు గణనీయంగా తగ్గించాలని ఆరభద్రత చట్టాన్ని హామీ ఇవ్వాలని ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం ఆపాలని పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అసంఘటిత రంగం కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలని జరిగే సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు అన్నారు.కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు ఐలయ్య నరసింహ బాల మల్లయ్య కొండయ్య రవి రమేష్ వెంకటేష్ పుష్పలత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఇమామ్ హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా మొహర్రం

**బీబీకా- ఆలం ను సందర్శించి పూల చాదర్ దట్టిను సమర్పించిన వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**

**ఆదివారం మొహరం ఆశుర మధ్యాహ్నం 3:00 నుంచి జంకానగూడ ఆశుర ఖాన్ నుంచి మొదలుకొని బేబీ కామ్ అలం వరకు**

**మున్సిపల్ అధికారులు రోడ్లపై గుంతలు పూడ్చాలి**

**మాతం కు పోలీసులు భద్రత కల్పించాలని**

**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, జూన్ 4 :** కర్బల మైదానం లో ఇమామ్ హసన్ హుస్సేన్ బలి దానానికి ప్రతీకగా మొహరం నిర్వహిస్తారని ,జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తి యాక్ అహ్మద్ అన్నారు.మొహర్రం సందర్భంగా పట్టణం లోని ఖాజి మహేల్లా లో ఉన్న బీబీకా ఆలం ను శియా అసోసియేషన్ సభ్యులతో



కలిసి సందర్శించి,పూల చాదర్ , దట్టిని సమర్పించారు.ఇస్లాం ను ప్రపంచానికి వ్యాప్తింప చేసే సమయం లో హజరత్ మొహమ్మద్ ముస్తఫా,సల్లేల్లాహు అలై హువ సల్లం మనవళ్ళు,యుద్ధం,జరిగే సమయంలో హసన్ హుస్సేన్ బలి అయ్యారని,వారితో పాటు వారికుటుంబాన్ని సైతం హత మార్చారని అన్నారు.హసన్ హుస్సేన్ వారి కుటుంబాన్ని షహీద్ లుగా పరిగణించారని తెలిపారు. వారి బలిదానాన్ని స్మరించుకుంటూ శియా ముస్లిం లు,మాతం నిర్వహిస్తూ తమ రక్తాన్ని చిందిస్తారని వివరించారు .అదే విధంగా ప్రపంచ మానవాళికి మార్గదర్శకులు ఇమామ్ కుటుంబం అని వెల్లడించారు. ఈరోజు వాళ్ళ,కుటుంబ సభ్యుల బలిదానం వల్లనే ప్రపంచమంతా ఇస్లాం వ్యాప్తి చెందిందని తెలిపారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ పరిధిలో ని పీర్ల కొట్టాల వద్ద, మున్సిపల్ పరిధిలో పీర్ల కొట్టాల వద్ద జులై 5,6 తేదీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు. మొరం మట్టి తొ పాటు లైట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరారు. ఆదివారం,10 వ మొహర్రం ఆశుర,రోజున మధ్యాహ్నం 3 గంటలకు,జంఖాన్ గూడా ఆశుర్ ఖానా నుంచి మొదలుకొని బీబీ కా అలావా వరకు కొనసాగు తుందని, సాయంత్రం హైదరాబాద్ చౌరస్తా,కర్బల నుంచి ,7గంటలకు శియా ముస్లిం లు మాతం ప్రదర్శన ప్రారంభం అయ్యి ఖాజి మహేల్లా ఖాసీం దూల పీర్ల కొట్టం వరకు మాతం నిర్వహిస్తారని దానికి మున్సిపల్ అధికారులు రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చాలని మరియు మాతం కు పోలీసులు భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో,శియా ముస్లిం అసోసియేషన్ అధ్యక్షులు కల్బె హుస్సేన్, ప్రత్యేకంగా మొహరం కోసం వచ్చిన ఆస్ట్రేలియా లోని సిడ్నీ సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ సయ్యద్ మహేది హుస్సేన్,సయ్యద్ అద్ నాన్ హుస్సేన్,ఉస్మాన్,జాకిర్ నజీర్ ఆదిల్ షకీల్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చరిత్రాత్మక మార్పులు: సీఎం వ్యాఖ్యలపై సమగ్ర విశ్లేషణ

**వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**నిర్మల్/జూలై 04/తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్న ఆయన ప్రకటన, రాజకీయ వర్గాల్లో, ఆశావహుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇది కేవలం ఒక రాజకీయ ప్రకటన మాత్రమే కాదు, నియోజకవర్గాల పునర్విభజన చట్టం 2002 మరియు నూతనంగా ఆమోదించబడిన మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం) ఆధారంగా వాస్తవంగా జరగబోయే, అత్యంత కీలకమైన పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు.అసెంబ్లీ సీట్ల పెంపు: అధికార, ప్రతిపక్షాలకు సవాల్ నియోజకవర్గాల పునర్విభజన చట్టం ప్రకారం, ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగే జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సంఖ్యను సవరించే అవకాశం ఉంది. అయితే, చివరిసారిగా 2002లో జరిగిన పునర్విభజన తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా సీట్లను కేటాయించారు. ఆ తర్వాత జనాభా విపరీతంగా పెరిగినప్పటికీ, 2026 వరకు సీట్ల పెంపును స్తంభింపజేశారు. ఇప్పుడు, 2026లో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనాభా లెక్కల అనంతరం, దాని ఆధారంగా సీట్ల సంఖ్య పెరగనుంది.ప్రస్తుత నిబంధనల ప్రకారం, ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి మరో రెండు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఈ లెక్కన, తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 పార్లమెంటు స్థానాలకు, అదనంగా 34 అసెంబ్లీ స్థానాలు (17 లి 2 = 34) పెరిగే అవకాశం ఉంది. దీనితో, ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 153కి చేరనుంది. ఈ భారీ పెంపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి, అలాగే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు, ఇతర పార్టీలకు కొత్త సవాళ్లను, అవకాశాలను కల్పించనుంది. కొత్త నియోజకవర్గాల సరిహద్దులు, సామాజిక సమీకరణాలు, కొత్త అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలు రాబోయే ఎన్నికల్లో కీలకం కానున్నాయి.

**పార్లమెంటు సీట్ల పెంపు: జాతీయ రాజకీయాల్లో తెలంగాణ పాత్ర**

అసెంబ్లీ సీట్లతో పాటు, పార్లమెంటు స్థానాలు కూడా జనాభా ప్రాతిపదికన పెరగనున్నాయి. ప్రస్తుతం తెలంగాణకు 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 2026 జనాభా లెక్కల ఆధారంగా, ఈ సంఖ్య మరో 8 మేర పెరిగే అవకాశం ఉందని అంచనా. అంటే, తెలంగాణ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించే సభ్యుల సంఖ్య 25కి చేరుకుంటుంది. జాతీయ రాజకీయాల్లో తెలంగాణ ప్రాతినిధ్యం పెరగడం రాష్ట్ర వాణిని బలోపేతం చేయడంతో పాటు, కేంద్రం నుండి నిధులు, ప్రాజెక్టులను సాధించుకోవడంలోనూ మరింత శక్తిని చేకూరుస్తుంది.

**మహిళా రిజర్వేషన్లు: చట్టసభల్లో స్త్రీ శక్తికి చోటు**

సీట్ల పెంపుతో పాటు, ఇటీవల ఆమోదించబడిన మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం) అమలు కూడా జనాభా గణన అనంతరమే సాధ్యం కానుంది. ఈ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేయబడతాయి. సీట్ల పెంపుతో పాటు మహిళా రిజర్వేషన్లు అమలవడం వలన, తెలంగాణ అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో మహిళల క్రియాశీలక భాగస్వామ్యాన్ని పెంచడమే కాకుండా, విధాన నిర్ణయాలపై వారి ప్రభావం కూడా పెరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలు సైతం మహిళా అభ్యర్థులను గుర్తించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**అమలు కాలక్రమం: 2028 తెలంగాణ ఎన్నికలు లక్ష్యం**

కేంద్ర ప్రభుత్వం 2026లో జనాభా లెక్కలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా, ఈ ప్రక్రియ పూర్తైన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేయబడుతుంది. ఈ కమిషన్ సిఫార్సుల ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈ లెక్కన, 2026 జనాభా లెక్కల ఆధారంగా వచ్చే ఎన్నికలు, అంటే 2028లో తెలంగాణలో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికలలోనే ఈ సీట్ల పెంపు మరియు మహిళా రిజర్వేషన్లు అమలులోకి వస్తాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమగ్ర పరిణామాన్ని దృష్టిలో ఉంచుకునే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సంఖ్య భారీగా పెరగనుందని వ్యాఖ్యానించారు. ఈ మార్పులు తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చనున్నాయి. ఇది ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది, ఇటు పౌరులకు అటు రాజకీయ పార్టీలకు ఎన్నో అవకాశాలను, సవాళ్లను తీసుకురానుంది. భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

**స్ఫూర్తి తో జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**

**అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 4 :** సాయిధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య తొలి అమరుడు అని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు.ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయం లో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్ ల కు, వ్యతిరేకంగా కడివెండి లో జరుగుతున్న రైతాంగం ప్రదర్శనలో దొడ్డి కొమురయ్య ముందు వరుసలో ఉన్నాడని, విసునూరు దొరలు జరిపిన కాల్పులలో నేలకొరిగిన యోధుడు అని , పోరాటంలో తొలి అమర వీరుడు గా శ్లాఘించారు. సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ




పరిశ్రమలను రక్షణ కై కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను క్రమ బద్దీకరించాలని ,ఈనెల 9 న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లకు పైగా ఉన్నారని, ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని ధ్వజమెత్తారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్నారు. వ్యాపార లాభ పెక్ష తో పని గంటలను పెంచుతున్నారని, 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ , స్కీం కార్మికులకు కనీస వేతనం, రూ.26 వేలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైతులు ,కూలీలు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లెపు అడవయ్య, బేజాడి కుమార్, గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, జిల్లా నాయకులు బర్మా బాబు, పిన్నపు రాఘవరెడ్డి, ఇక్కిరి సహదేవ్, గుదే అక్షయ, చిరబోయిన కొమురయ్య, మాలోతు మోతిలాల్, వంగాల నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, గడ్డం మంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర జలాశయం నిర్వాసితుల పట్టా ప్యాకేజీ కొరకు ధరఖాస్తుల స్వీకరణ



**తెలంగాణ సేన,బోయినిపల్లి,జూలై 04 :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మిడ్ మానేర్) నిర్వాసితులు 2015 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పట్టాతో పాటు ప్యాకేజీ కోసం దరఖాస్తులను గ్రామంలో బోయినిపల్లి తహశీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ నిర్వహించారు. దరఖాస్తు సేకరణలో భాగంగా తహశీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మిడ్ మానేర్ లో చాలా మందికి పట్టా ప్యాకేజీ రాలేదనే ఉద్దేశంతో ఈ దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని,18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులకు పట్ట ప్యాకేజీ ఇప్పించలనే ఉద్దేశంతో, అలాగే నిర్వాసితుల సమస్యలు తీర్చాలానే ఉద్దేశంతో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ తో మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, పట్టా వచ్చి ప్యాకేజీ రాకపోయినా, ప్యాకేజీ వచ్చి పట్టా రాకపోయినా, గెజిట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టా ప్యాకేజీ కోసం కొదురుపాక గ్రామపంచాయతీలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు.

# దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు నోటీసు - కార్మికుల హక్కుల కోసం ఉద్యమం

**వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు నోటీసు అందించిన కడారి రాములు**





**తెలంగాణ సేన,వేములవాడ,జూలై 04 :** ఈ నెల 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసును ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కార్మికుల తరపున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను కేవలం 4 కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను పూనంగా తొలగించే దిశగా పని చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా రూపొందించిన ఈ చట్ట మార్పులు కార్మికుల కనీస వేతనాలు, పని గంటలు, సమ్మె హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు.కార్మికుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం నేషనల్ పే స్కేల్ ప్రకారం ప్రతి కార్మికుడికి కనీసం రూ.26,000 వేతనం ఇవ్వాలని, రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని,ప్రతీ కార్మికుడికి ఈఎస్ఐ,పిఎఫ్ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రూ.25 లక్షల ప్రమాద భీమా, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం నెల జీతంలో సగం మొత్తాన్ని పెన్షన్‌గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు మరాఠీ రాజయ్య, కార్యదర్శి పందుల మల్లేశం, పెంట చంద్రయ్య, పండుగ పోచమల్లు తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలు చిరస్మరణీయం

**ఘనంగా రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల,జూలై 04 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** మహనీయుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ మరియు జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించగా, రోశయ్య, కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో డి.వై ఎస్ ఓ రాందాస్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రాజ మనోహర్ రావు,జిల్లా అధికారులు,సిబ్బంది, ఆయా కుల సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని ప్రభుత్వ సాయం పొందండి

**చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల,జూలై 04 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గంభీరావుపేట మండలం గోరంటాల, ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, వీర్నపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిర్ణీత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. విడతల వారిగా మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. గోరంటాలలో ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో జాప్యం అవుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు. వీర్నపల్లి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించి, అధికారులను అభినందించారు.

**"చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి"**

గంభీరావుపేట మండలం గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటన లో డీఆర్డీఓ శేషాద్రి, ఎంపీడీవోలు తాసిల్దార్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17వ పోలీస్ బెటాలియన్‌లో కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు





**రాజన్న సిరిసిల్ల,జూలై 04 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, రోశయ్య 1933 జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామంలో జన్మించారని తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన ఆయన, 1978 నుండి 2009 వరకు పలుసార్లు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసిన రోశయ్య మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం విశేషం. ఇందులో చివరి ఏడు సార్లు వరుసగా ప్రవేశపెట్టి, బడ్జెట్ కూర్పులో ఘనపాటిగా పేరు పొందారని కమాండెంట్ సురేష్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలిలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవమున్న రోశయ్య, 2009 సెప్టెంబర్ 3 నుండి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, ఆ తరువాత తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్‌గా కూడా పనిచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వరరావు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గణపతి దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా మాణిక్ ప్రభు



**మున్నూరు కాపు సభ్యులను సత్కరించిన వేడుక :** సికింద్రాబాద్ జులై 4: సికింద్రాబాద్ శ్రీ గణపతి దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఇటీవల ఎన్నికైన పిల్లిక మాణిక్ ప్రభు , తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కాచిగూడ శాఖ సభ్యులను దేవాలయానికి ఆహ్వానించి వారికి ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు, ట్రస్ట్ బోర్డు మెంబర్ గంప చంద్రమోహన్ , మాజీ అధ్యక్షులు కా. శెట్టి ఆనంద్ , మాజీ యువక మండలి అధ్యక్షులు బొరుగుబాయ్ రామ్మోహన్ , బండల జితేందర్ తో పాటు సంఘం ఈసీ సభ్యులు, ఆఫీస్ బేరర్లు, మీడియా మిత్రులు పాల్గొన్నారు. అదేవిధంగా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లింగిశెట్టి హనుమంత్ రావు, మున్నూరు చందు, కిరణ్ బెజడి, చిరిగిరి పవన్, సతీష్, శైక్‌పేట్ పెంటయ్య, మాదా ప్రమోద్, పొతని నర్సింహ రావు, బాడే సాయిప్రకాశ్, అల్లెగపల్లి హరికృష్ణ, కొంతం సురేష్‌బాబు, బొద్దం రమేష్, ఆకుల నర్సింహ రావు, అనతుల ప్రహ్లాద్, రాధాకృష్ణ, అడ్ల శివ, డాక్టర్ యశ్వంత్ రావు, టుడి విష్ణు మూర్తి, నవరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బదిలీకి ఎంపీడీవో లు ససేమిరా..!!

**పార్లమెంట్ ఎన్నికలకు ముందు 399 మంది బదిలీ**

**తిరిగి బదిలీకి 200 మంది ఎదురుచూపు**

**అందరినీ బదిలీ చేయాలి: ఎంపీడీవోల సంఘం**

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 4 :** రాష్ట్రవ్యాప్తంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో) బదిలీలకు బ్రేక్ పడింది. ఇప్పుడున్న చోటు నుంచి కదలబోమని చాలామంది ఎంపీడీవోలు భీష్మించడంతో బదిలీల్లో ప్రతిష్ఠంభన నెలకొన్నది. గత ఏడాది జూన్‌లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 399 మంది ఎంపీడీవోలను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ఎన్నికలు ముగిసిన తర్వా త మళ్లీ పూర్వస్థానాలకు బదిలీ చేయాల్సి ఉన్నది. తహసీల్దార్లను యథాస్థానాలకు బదిలీ చేశారు కానీ, ఏడాది దాటినా ఎంపీడీవోలను మాత్రం ప్రభుత్వం బదిలీ చేయలేదు. దీంతో తెలంగాణ ఎంపీడీవో ల సంఘం నేతలు బదిలీల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి సీతక్క ఆదేశంతో బదిలీ దరఖాస్తుల అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

**కేవలం 60 మందే దరఖాస్తు**

బదిలీ అయిన 399 మంది ఎంపీడీవోల్లో 40 మంది వరకు ఉద్యోగ విరమణ పొందారు. మరో 36 మంది స్పౌజ్ కోటాలో స్థానచలనం పొందారు. మిగిలిన 200 మందికిపైగా బదిలీ కోసం ఎదురుచూస్తున్నారు. ఏ జిల్లాకైనా వెళ్లడానికి సిద్ధమని 60 మంది దరఖాస్తు చేసుకున్నారు. మిగతా 100-150 మంది వరకు డైలమాలో ఉన్నారు.

## దొడ్డి కొమరయ్య కు అసెంబ్లీలో నివాళులర్పించిన స్పీకర్ గడ్డం

**మండలి చైర్మన్ గుత్తా మంత్రులు దుద్దిల్ల గడ్డం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనమండలి సభ్యులు**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 4 :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, జి వినోద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బండ ప్రకాష్, శాసనసభ కార్యదర్శి వి నరసింహచార్యులు నివాళులర్పించారు.

## సర్కిల్‌లో టార్గెట్ ముందున్న భూక్య నరేందర్ నాయక్‌కు అభినందనలు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 4 :** విద్యుత్ శాఖ సర్కిల్ లో బిల్లింగ్ కలెక్షన్ పూర్తి చేసిన అసిస్టెంట్ లైన్మెన్ భూక్య నరేందర్ నాయక్ డిఇ సంగం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. రెడ్డి నాయక్ తండ గ్రామ వాసి భూక్య నరేందర్ నాయక్ అసిస్టెంట్ లైన్మెన్ బీబీనగర్ మండలం బట్టుగూడెం, రాముని గుండ్ల తండా, గోప నాయక్ తండ గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు. అందుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఎంప్లాయిస్ తరపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య శిబిరం



**బాసర/జూలై 04/తెలంగాణ సేన న్యూస్ :** బాసర: మండల కేంద్రమైన బాసరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఉర్దూ)లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్బికేఎస్) లో భాగంగా విద్యార్థులకు వైద్యులు కె. శివకుమార్, ఆయేషా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వివిధ రకాల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తే అవకాశము ఉందన్నారు. విద్యార్థులు సకాలంలో వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గడ్వాలె మైసాజి, సిబ్బంది మంజులత తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల తనిఖీ, సేఫ్టీ అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**తెలంగాణ సేన న్యూస్ /సంగారెడ్డి జిల్లా పాశం మైలారం :** రాష్ట్ర కార్మిక, ఉపాధి,మైనింగ్, జియాలజి శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హైదరాబాద్ వారి నివాసంలో పంబల్ల దుర్గా ప్రసాద్ జిల్లా అధ్యక్షులు, పోతురాజు పవన్ సంగారెడ్డి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కలిసి పటాన్చెరు పాశం మైలారం సిగాచి పరిశ్రమా పేలుళ్ల సంభవించడంతో మరణించిన కార్మికులకు తక్షణమే ముఖ్యమంత్రి ప్రకటించిన కోటి రూపాయలు ఎక్స్గ్రేషయ అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని మరియు ప్రమాదానికి కారకులైన పరిశ్రమల తనిఖీ, సేఫ్టీ అధికారుల పై, యజమాన్యం పైన మరియు తదితర సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగింది. కాబట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని,గాయపడ్డ కుటుంబాలను కూడా ప్రభుత్వం వెంటనే ఆదుకొవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిగారు స్పందిస్తూ చర్యలు తీసుకుంటున్నామని,వారికి త్వరలోనే పరిహారం కూడా ప్రభుత్వం ఇప్పిస్తుందని హామీ ఇవ్వడం జరిగింది.

## వార్డుల్లో వీధి దీపాల ఏర్పాటు



**ముధోల్/జూలై 04/తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్: మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ వార్డుల్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. వీధి దీపాల ఏర్పాటును పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ పరిశీలించారు. సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వార్డుల వారీగా యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలను అమర్చడం జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు సైతం తమవంతుగా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.

# మంత్రి సీతక్క మార్పుపై ఆదివాసులు తిరుగుబాటు తప్పదా?!

**25 ఆదివాసి సంఘాలు ఆందోళనకు నిర్ణయం!?**

**రాజకీయ క్రీడలో గిరిజన ప్రయోజనాల బలిదానం?**

**వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**

**9848559863**



**నిర్మల్/జూలై 04/తెలంగాణ సేన న్యూస్ :** కొందరి రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు ఆదివాసులకు శాపంగా మారిందని పలువురు ఆదివాసి సంఘాల నాయకులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో రాజకీయంగా ఉనికి కోల్పోతున్నమన్న తపన తప్ప ఆదివాసుల సమస్యలు పరిష్కారం చేస్తారనే ఆలోచన లేకపోవడం రాజకీయ నాయకుల చిత్తశుద్ధికి ఇది నిదర్శనం! కొందరు గిరిజన నేతరుల స్వార్థ ప్రయోజనాల కోసమే ఇన్చార్జిగా మంత్రిని మార్పు చేశారని ఆదివాసి సంఘాల ఆరోపణలతో నిజం ఎంత..? ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా కొనసాగుతున్న సీతక్కను ఆ బాధ్యతల నుంచి ఆకస్మికంగా తొలగించి, ఆమె స్థానంలో మరొకరిని నియమించడంపై ఆదివాసీ సంఘాలు, గిరిజన ప్రజానీకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వెనుక రాజకీయ దురుద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, గిరిజన ప్రయోజనాలను బలిపెట్టి రాజకీయ క్రీడకు తెరలేపారని వారు మండిపడుతున్నారు. ఈ చర్య గిరిజనుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ప్రభుత్వం తమకు అండగా నిలబడటం లేదనే భావన వారిలో బలపడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఆదివాసీలకు సీతక్క ఎందుకు ఆశాజ్యోతిగా నిలిచారు?**

ఆదిలాబాద్ జిల్లా, ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు ఆదివాసీ గిరిజన జనాభా అధికంగా ఉండే ప్రాంతాలు. ఇక్కడి ప్రజలకు దశాబ్దాలుగా పరిష్కారం కాని అనేక సంక్లిష్ట సమస్యలున్నాయి. పోడు భూముల వివాదాలు, అటవీ హక్కుల చట్టం (%ఫీ=ూ%) అమలులో లోపాలు, అటవీ శాఖ అధికారుల వేధింపులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల లేమి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, టైగర్ క్యారీడార్ పేరుతో వచ్చిన 49 జీవో రద్దు ,సక్రమంగా అందకపోవడం వంటివి వారి ప్రధాన సమస్యలు. మంత్రి సీతక్క స్వయంగా ఆదివాసి గిరిజన బిడ్డ కావడంతో పాటు, ఆదివాసీ చట్టాలు, సంస్కృతి, జీవన విధానాలపై లోతైన అవగాహన కలిగి ఉన్నారు. ముఖ్యంగా పోడు భూముల సమస్యపై ఆమెకున్న పట్టు, అటవీ హక్కుల చట్టంపై ఆమెకున్న జ్ఞానం గిరిజనులకు ఎంతో ధైర్యాన్నిచ్చింది. గత ఐదేళ్లుగా ఆమె ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా కృషి చేస్తూ, వారి మనసుల్లో 'ఆదివాసీ ఉక్కు మహిళ'గా, తమ ఆశాజ్యోతిగా నిలిచారు. సీతక్క ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కేవలం హైదరాబాద్‌లో కూర్చొని సమీక్షలు చేయకుండా, క్షేత్ర స్థాయిలో పర్యటించి, ఆదివాసీ గ్రామాలు, తండాలను సందర్శించి, ప్రజలతో మమేకమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ప్రభుత్వ పథకాలు వారికి ఎలా చేరువ కావాలనే దానిపై స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగారు. ఇది వారిలో ఒక కొత్త ఆశను రేకెత్తించింది. తమ కష్టాలను అర్థం చేసుకొని, తమ పక్షాన నిలబడే ఒక నాయకురాలు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉండటం వల్ల తమ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని గిరిజనులు గట్టిగా విశ్వసించారు.

**రాజకీయ కుట్ర కోణం: ఆకస్మిక మార్పు వెనుక అసలు కారణం ఏమిటి?**

కొందరి కుట్ర ప్రకారమే , ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, వివరణ ఇవ్వకుండా ఈ అకస్మిక మార్పు ఆదివాసీ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ నిర్ణయం వెనుక లోతైన రాజకీయ కోణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార పక్షంలో అంతర్గత విభేదాలు మరియు అభద్రతాభావం. సీతక్క దూకుడు స్వభావం, గిరిజన ప్రజల్లో ఆమెకున్న తిరుగులేని ఆదరణ, ఆమె ప్రజాదరణను కొందరు అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోయారని తెలుస్తోంది. వారి రాజకీయ భవిష్యత్తుకు సీతక్క ఎదుగుదల ఒక అడ్డంకిగా భావించి, ఆమె ప్రాబల్యాన్ని తగ్గించేందుకు ఇది ఒక వ్యూహంలో భాగం కావచ్చని అంచనా వేస్తున్నారు. జిల్లాల్లో తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలనుకునే నాయకుల ఒత్తిడి మేరకు ఈ మార్పు జరిగిందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఆదివాసీ ఓటు బ్యాంక్ రాజకీయాలు మరియు దీర్ఘకాలిక ప్రణాళికలు:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు, అలాగే 2028 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఆదివాసీ ఓటు బ్యాంక్‌పై పట్టు సాధించేందుకు కొందరు రాజకీయ నాయకులు ఈ నిర్ణయాన్ని ప్రభావితం చేసి ఉండవచ్చనే బలమైన అనుమానాలున్నాయి. సీతక్కను ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించడం ద్వారా, గిరిజన ప్రాంతాల్లో ఆమె పట్టును బలహీనపరచాలని, తద్వారా తమకు అనుకూలమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టించుకోవాలని చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఆదివాసీల సమస్యలను తక్కువ చేసి, వారి సెంటిమెంట్లను విస్మరించి రాజకీయ లాభం పొందాలనే దురుద్దేశం ఇందులో ఇమిడి ఉందని ఆదివాసీ సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

**గిరిజన సంక్షేమ శాఖ కేటాయింపులో జాప్యం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉంటూనే, సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖను కూడా అప్పగించమని ఆదివాసీలు బలంగా డిమాండ్ చేశారు. అయితే, ఆ శాఖను కేటాయించకుండా జాప్యం చేయడం, ఇప్పుడు ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి కూడా తొలగించడం, ఆదివాసీల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. గురువారం రోజున ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ సేన, ఆల్ ఇండియా ఆదివాసి వికాస పరిషత్, రాయి సెంటర్స్ , ఆదివాసి జేవీసీ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, ఆదివాసి కోలాం సంఘం, ఆదివాసి నాయక పోడు హక్కుల పోరాట సమితి, ఆదివాసి నాయక పోడు సేవా సంఘం, ఏటిఏ, ఏటీఎఫ్, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి విద్యార్థి సంఘం, రాజ్ గోండు సేవా సమితి, రాజ్ గోండు ఉద్యోగ సంఘం, దాదాపు 25 ఆదివాసీ సంఘాల భగ్గుమన్న నిరసన: "ఉద్యమం ఉధృతం చేస్తాం!" ఈ అకస్మిక మార్పుపై ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ సంఘాలు భగ్గుమన్నాయి. ఇప్పటికే 20కి పైగా ఆదివాసీ సంఘాలు ఇంద్రవెల్లి, కేస్లాపూర్‌లోని చారిత్రాత్మక ప్రాంతాల్లో సమావేశమై అత్యవసర తీర్మానాలు చేశాయి. వందలాది మంది ఆదివాసీలు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**వారి ప్రధాన డిమాండ్లు:**

తక్షణమే మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా యధావిధిగా కొనసాగించాలి. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, గిరిజన సంక్షేమ శాఖను కూడా ఆమెకే అప్పగించాలి. ఆదివాసీల జీవన విధానం, చట్టాలపై అవగాహన లేని, క్షేత్రస్థాయి సమస్యలు తెలియని వ్యక్తులను ఇన్‌ఛార్జ్ బాధ్యతల్లో నియమిస్తే, గిరిజనులు తీవ్రంగా నష్టపోతారని, వారి సమస్యలను అర్థం చేసుకునేలోపే అనేక సమస్యలు జటిలమై, గిరిజన ప్రాంతాల్లో అశాంతి పెరుగుతుందని వారు హెచ్చరిస్తున్నారు.

**"గత ఐదేళ్లుగా ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీల పట్ల ఎవరూ ఇంత శ్రద్ధ తీసుకోలేదు**

. ఇప్పుడు మా సమస్యల పట్ల శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్న, మాకు ఆసరాగా నిలిచిన ఇన్‌ఛార్జ్ మంత్రి సీతక్కను తొలగించడం రాజకీయ కుట్రే. ఇది ఆదివాసీలపై ప్రభుత్వం చేసిన దాడి" అని ఒక ఆదివాసీ సంఘం నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించి, సీతక్కను తిరిగి ఇన్‌ఛార్జ్ మంత్రిగా నియమించకుంటే, ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆదివాసీల ఉద్యమం తీవ్రస్థాయికి చేరుకుంటుందని వారు హెచ్చరించారు. ఈ నిర్ణయంపై వెనక్కి తీసుకోకపోతే, భవిష్యత్తులో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కూడా వెనుకాడబోమని వారు స్పష్టం చేశారు. ఈ పరిణామం ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉంది.



ప్రభుత్వం ఆదివాసీల మనోభావాలను, వారి న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. లేనిపక్షంలో, ఈ నిరసనలు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఉద్యమానికి దారితీసే ప్రమాదం ఉంది.

# కామ్రేడ్ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో మరో భూ పోరాటం

**దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా**

**చిత్రపటానికి పూల మాలలు తో ఘనంగా ని వాళులు**

**భూమి భుక్తి పీడిత ప్రజల విముక్తి తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు**

**ఏడు దశాబ్దాల స్వతంత్ర కాలంలో ఇండ్లు, భూములకు పోరాటాలే శరణ్యం**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 4 :** కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో మరో భూ పోరాటం కొనసాగిద్దాం అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ లో భూ సదస్సు రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు అధ్యక్షతన అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి, భుక్తి , పీడిత ప్రజల విముక్తి కోసం ,వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా రైతులు, కూలీలను ,పేదలను ఏకం చేసి దున్నే వారికే భూమి కావాలనే నినాదంతో సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని శ్లాఘించారు. సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ, 78 సంవత్సరాలు స్వాతంత్ర కాలంలో అనేక మందికి ఉండడానికి ఇల్లు లేక దున్ను కొని జీవించడానికి భూమి లేక అనేక అవస్థలు పడుతున్నారని అందుకు పోరాటాలే శరణ్యం అన్నారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టిచాకిరి వ్యతిరేకంగా దున్న వాడికి భూమి కావాలని పోరాటాలు నడిపి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచితే , భూ స్వాములే నేడు పెట్టు బడుదారులుగా మారి వందలాది ఎకరాలను పరిశ్రమలు, సెజ్ లు, ఫామ్ హౌజ్ ల పేరు ల తో భూములను ఆక్రమిస్తున్నారని విమర్శించారు. పేదలు గత 70, 80 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటుంటే పాలకులు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో భూమి లేని నిరుపేదలు వందలాది ఎకరాలు సాగు చేసుకున్నారని వివిధ కారణాల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం వారందరికీ నూతన పాస్ బుక్కులు ఆపి హక్కులను కాల రాశారని ధ్వజమెత్తారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లాలో ఆరు మండలాలలో నాలుగు మున్సిపల్ పట్టణాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేయాలని, చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, సింగరాయ చెరువు, తూప్రాన్ పేట, చిన్న కొండూరు, ధర్మోజి గూడెం, పీపులపాడు, నాగారం, లింగోటం, లక్కారం తోపాటు వివిధ గ్రామాలలో ఉన్న భూ సమస్యను వెంటనే పరిష్కరించి పట్టాదారు పాస్బుక్ ఇవ్వాలని లేకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య పాల్గొని మాట్లాడగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, యాట బాలరాజు, పొట్ట వెంకటయ్య, జంగం అంజయ్య తోపాటు సాగుదారులు టి మల్లేష్, యాట వెంకటేష్, గోపాల్, కిష్టయ్య, సైదులు, శంకరయ్య, యాదయ్య, శ్రీకాంత్, వెంకటేశం, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోసింది

**జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య.**

**చిన్న గూడూరు లో జిఎంపిఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుక.**



**తెలంగాణ సేన చిన్న గూడూరు జూలై 04 :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోసిందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అన్నారు. శుక్రవారం చిన్న గూడూర్ మండల కేంద్రంలో 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం చిన్న గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పయ్యావుల మల్లయ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం బానిస వందనాల నుంచి విముక్తి కోసం వెట్టి చాకిరి ముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీర మరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య కడవెండి గ్రామం దేవర్పుల మండలంలో దొడ్డి గట్టమ్మ కొండయ్య దంపతులకు దొడ్డి కొమురయ్య జన్మించారు 16వ ఏటా 1944లో కొమరమ్మతో వివాహం జరిగింది ఈ క్రమంలో పాలకుర్తి మండలం విసునూరు గ్రామానికి అండగా చేసుకుని 60 గ్రామాలను దేశ్ముఖ్ రాపాక రామచంద్ర రెడ్డి ఆయనభార్య దొరసాని జానకమ్మకుమారుడు బాబు దొర ప్రజలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ అన్ని రకాలుగా పీడించేవారు ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడేవారు 1943 లో జరిగిన ఆంధ్ర మహాసభ పెట్టి చాకిరి వ్యతిరేకంగా పోరాడాలని సంఘం నిర్ణయించు కుంది కొమురయ్య అన్న దొడ్డి మల్లయ్య సంఘంలో చురుకైన పాత్ర పోషించేవాడు దొరకు వ్యతిరేకంగా సంఘంతో గడీలు ముట్టడికి వస్తున్న వారిని చూసి అక్కడ దొర కాల్పులు జరపగా అంతలోనే కొమురయ్య గొర్రెల నుండి వస్తున్న క్రమంలో తన అన్న మల్లయ్యతో ముందు నడుస్తుండగా బుల్లెట్ గుండెల్లోకి వెళ్లి పోయింది అక్కడే ప్రాణాలు కోల్పోయారు ఆ మరణంతో సంఘం ఆధ్వర్యంలో దొరల గడీలు కూలగొట్టి తరిమి వారి ఉండబడినటువంటి భూములను ప్రజలకు పంచారు ఆస్ఫూర్తి నేటి యువతకి ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని మల్లయ్య గారు అన్నారు ఈ కార్యక్రమంలో జిఎంఎస్ మండల అధ్యక్షులు సుర బోయిన బిక్షపతి, కొమ్ము రమేష్, కోమ్ము మల్లయ్య, కొమ్ము ఉపేందర్, బొల్లు లింగరాజు, జక్కుల లింగయ్య, చిత్తారి వెంకన్న, మల్లయ్య, ఐలయ్య, కొమురయ్య, లక్ష్మీ నరసయ్య, నాగన్న, లింగరాజు, మహేష్, ఉపేందర్, రాకేష్, అశోక్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ లో బోధనా సిబ్బంది కి దరఖాస్తులు ఆహ్వానం

**తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెన్స్ మిషన్**

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 4 :** జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఆశ్రమ పాఠశాల, కళాశాలలకు బోధన సిబ్బంది కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీమ్ తెలిపారు, శుక్రవారం తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ ఒక ప్రకటన విడుదల చేశారు. భువనగిరి, చౌటుప్పల్ తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర జూనియర్ కళాశాల కు, ఆలేరు బాలికల మైనారిటీ ఆశ్రమ గురుకుల కళాశాలకు అవుట్ సోర్సింగ్ ద్వారా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆలేరు లో ని బాలికల కళాశాలకు ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్ మహిళలకు మాత్రమే అవకాశం ఉందన్నారు. చౌటుప్పల్ బాలుర మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలకు పిజిటి మ్యాథమెటిక్స్, భువనగిరి పట్టణంలో ని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల లో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. యు జి సి నుంచి అనుమతి పొందిన విద్యాసంస్థల లో పీజీ ,ఎంఎస్ సీ డిగ్రీ ఫిజిక్స్ , మ్యాథమెటిక్స్ 50 శాతం , బిఈడి కి సమాన మార్కుల కలిగి ఉండాలి అన్నారు. అనుమతి పొందిన విద్యాసంస్థల నుంచి ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకుని కంప్యూటర్ సర్టిఫికెట్ కలిగి డేటా ఆపరేటర్ కు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. మూడు సంవత్సరాలకు తగ్గకుండా హై స్కూల్ ఇంటర్మీడియట్ లో ఏదైనా గుర్తింపు పొందిన విద్యాసంస్థలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలని సూచించారు. 21 నుంచి 44 సంవత్సరాల మధ్య వయసుకు లై ఉండాలని అన్ని విద్యార్హతలు కలిగిన సర్టిఫికెట్ లతో పాటు కుల ధృవీకరణ, నివాస పత్రం, ఆధార్ కార్డు ,నాలుగు నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్ కాపీలు జత చేయాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్ 8 మొదటి అంతస్తు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయం న్యూ కలెక్టరేట్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్స్ మిషన్ టీం కార్యాలయంలో జూలై 5 నుంచి 14 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 05 - 07 - 2025

# నిర్మల్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల రచ్చ రచ్చ!?

**అర్హులకు మొండి చేయి,అనర్హులకు లక్షలాది లబ్ధి!**

**ప్రతిపక్ష ఎమ్మెల్యే మౌనం పై కార్యకర్తల అసంతృప్తి**

**జిల్లా కలెక్టర్,అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం!**







**నిర్మల్ /జూలై 04/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో భారీ ఎత్తున అవినీతి, అవకతవకలు చోటుచేసుకున్నాయని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదలకు ఆసరాగా నిలవాల్సిన ఈ పథకం, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, కొందరు అధికారుల అండదండలతో అనర్హులకు అడ్డగోలుగా లబ్ధి చేకూరుస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా దిల్వార్‌పూర్, ఖానాపూర్ మండలాల్లో ఈ అక్రమాలు శ్రుతి మించాయని, ఇది జిల్లాలో ఒక మెగా కుంభకోణానికి దారితీసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**డబుల్ బెడ్‌రూమ్ ఉన్నోడికి ఇళ్లు, పేదోడికి అడుగడుగునా అవమానం!**

ఆరోపణల ప్రకారం, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హత ఉన్న పేదల జాబితాలను పూర్తిగా పక్కన పెట్టి, రెండు, మూడు భవనాలున్న ధనవంతులకు, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేశారు. కొన్ని చోట్ల లబ్ధిదారులుగా ఎంపికైన వారికి ఇప్పటికే సొంత ఇళ్లు ఉండటమే కాకుండా, వాటిని కూల్చివేసి మరీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం విడ్డూరంగా మారింది. ఈ దారుణాలు జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లినప్పటికీ, ఆయన ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రతిపక్ష ఎమ్మెల్యే మౌనం... సొంత పార్టీలోనూ తిరుగుబాటు**

దిల్వార్‌పూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలపై అనేక అక్రమాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే దీనిపై మౌనం వహించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇది కేవలం ప్రజల ఆగ్రహానికే కాకుండా, ఆయన సొంత పార్టీ (బీజేపీ) కార్యకర్తల్లోనూ తీవ్ర అసంతృప్తికి దారితీసింది. బీజేపీ కార్యకర్తలు అర్హులైన పేదల జాబితాలను అధికారులకు సమర్పించినా, వారికి ఇళ్లు మంజూరు కాకపోవడం, అదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక కార్యదర్శి (కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమైన ఆరోపణలున్నాయి) వంటి వారికి ప్రొసీడింగ్ కాపీలు అందించడం స్పష్టమైన వివక్షను సూచిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ప్రారంభించడం సమంజసమా? అని ప్రశ్నిస్తున్నారు."స్థానిక ఎమ్మెల్యేను బహిరంగంగా అవమానిం చినప్పటికీ, బీజేపీ నాయకులు దీనిపై పట్టించుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉండి కూడా కనీసం చర్యలు చేపట్టకపోవడం నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారింది" అని కొందరు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా ఎమ్మెల్యేను అనవసరంగా గెలిపించుకున్నట్లు అయ్యింది" అని పలువురు తీవ్ర అసంతృప్తితో వ్యాఖ్యానిస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంపై ఆగ్రహం: పేదలకు దిక్కెవరు?**

నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పిందే వేదమన్నట్లు వ్యవహారం నడుస్తోందని ప్రజలు గట్టిగా ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తలకు బానిసలుగా మారి, వారు చెప్పిందే శిరోధార్యంగా భావిస్తూ చేతులు దులుపుకుంటున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన పేదలకు న్యాయం జరగకపోవడం దురదృష్టకరమని, అందరికీ న్యాయం చేయాల్సిన జిల్లా కలెక్టర్ కనీసం ఈ విషయంపై దృష్టి సారించకపోవడంపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. "రాజకీయ నాయకులు పట్టించుకోకుంటే ఒక ఎత్తయితే, కనీసం జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారి పట్టించుకోకపోవడం ఇంకా ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు" అని అర్హులైన పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, బాధితులకు న్యాయం జరగడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి స్థలాల పరిశీలన పట్టింపులేదు, ప్రభుత్వ భూముల ఆక్రమణకు పరోక్ష సహకారం!**

ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి స్థలాలను కనీసం క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సందర్భం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా, ప్రభుత్వ స్థలాల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత లోలం పంచాయతీ కార్యదర్శిదే అని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పరోక్షంగా సహకరిస్తున్నట్లవుతుందని ప్రజలు అంటున్నారు.ఇంత జరుగుతున్నా, బీజేపీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సరైన మద్దతు ఇవ్వకపోవడం, సొంత కార్యకర్తలు కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "అసలు నియోజకవర్గంలో ప్రతిపక్షం ఉందా లేదా?" అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్నగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ, కనీసం నిర్మల్‌లో ఉండి ఏం జరుగుతుందో సమీక్షించిన సందర్భాలు లేవని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే కేవలం నోటిమాటలతో చేతులు దులుపుకోవడం తప్ప, క్షేత్ర స్థాయి వాస్తవాలను పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

**తక్షణ తనిఖీలకు డిమాండ్: ఫీల్డ్ అసిస్టెంట్లపై అనుమానాలుద**

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల్లోనూ అనర్హులకు లబ్ధి చేకూర్చి, అర్హులకు మొండి చేయి చూపడం పట్ల ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ అక్రమాలకు ప్రధానంగా ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంగ్రెస్ కార్యకర్తలు కారణమని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని కొందరు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ తక్షణమే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించాలని అర్హులైన పేదలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై, వారికి సహకరించిన అధికారులు, రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

# దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తితో గొల్ల కురుమలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

**గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**

**మానుకోటలో దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సభ**



**మహబూబాబాద్ టౌన్ తెలంగాణ సేన జూలై 04 :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తితో గొల్ల కురుమలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు గంద్రకోటి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన వర్ధంతి సభలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి జిఎంపిఎస్, యాదవ సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పయ్యావుల మల్లయ్య బొల్లం అశోక్, యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజులు కలిసి మాట్లాడుతూ, నిజాం నిరంకుషత్వ పాలనలో భూమి నీకోసం,బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని వారు కొనియాడారు. వారి అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రజలంతా రగిలిపోయి ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని అన్నారు. అంతటి త్యాగమూర్తి మన గొల్ల కురుమ కులంలో పుట్టడం గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమరయ్య విరోచిత పోరాటం ఒక గొల్ల కురుమలదే కాదని నిజాం నిరంకుషత్వానికి వెట్టి చాకిరి విముక్తికి భూస్వాములు పెత్తందారులు దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరుడయ్యాడని దొడ్డి కొమరయ్య పోరాటం అణగారిన వర్గాల ప్రజల కోసమేనని వారు అన్నారు. దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం సమసమాజ తెలంగాణ స్థాపన కోసం సబ్బండ వర్గాల ప్రజలు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గొల్ల కురుమ యువత దొడ్డి కొమరయ్య ఉద్యమ స్ఫూర్తితో తమ హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలని గొల్ల కురుమల ఐక్య పోరాటాల ద్వారానే మన హక్కులు సాధించుకోవడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కొండా రాము, కసిరబోయిన శ్రీనివాస్ ,పోతుల దిలీప్ ,సోమనబోయిన లింగయ్య, రఘు,నేతల వెంకన్న, చల్లా గోవర్ధన్, అమ్మడగాని దామోదర్, జక్కుల వెంకట్, ఎడ్ల శ్రీను, ఎర్ర శ్రీను, అనిల్, దాసరి భగత్ , తదితరులు పాల్గొన్నారు.


# తహసిల్దార్ లేడు

**కింది స్థాయి ఉద్యోగులు సమయానికి రారు**

**ఉదయం 11:30 నిమిషాలు అయినా కూడా చిన్నగూడూరు మండలానికి రాని అధికారులు సమయపాలన పాటించని**

**మండల అధికారి డిటీ**


**వివిధ పనుల మీద వచ్చే జనాలు అధికారి కోసం వేచి చూస్తున్నారు**





**తెలంగాణ సేన , మహబుబాబాద్ జిల్లా చిన్నగూడూరు జూలై 4 :** మహబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల అధికారులు పని తీరు వేరు ఈ మధ్యకాలంలో చిన్నగూడూరు ఎమ్మార్వో గారు ఉద్యోగరీత్యా రిటైర్మెంట్ అయిన తర్వాత స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కు ఎమ్మార్వో లేకపోవడంతో చాలామంది జనాలు తమ తమ సమస్యలు చెప్పుకోడానికి ఆఫీసుకు వస్తే పదవి విరమణ తర్వాత క్రింది స్తాయి ఉద్యోగాలు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వస్తున్నారు ఆఫీస్ కు పనులు మీద వచ్చే జనాలు మొత్తం కూడా ఎమ్మార్వో ఆఫీస్ లో అధికారులు సమాయానికి రాకపోవడంతో ఎప్పుడు వస్తారని వేచి మెట్లమీద కూర్చుంటున్నారు తహసిల్దార్ రిటైర్మెంట్ తర్వాత డీటీ సమయపాలన పాటించి తహసిల్దార్ లేనందుకు ఎక్కువ సమయం కేటాయించాల్సి పోయి సమయపాలన పాటించకుండా తన ఇష్టానుసారంగా వవరిస్తున్నాడని మండల ప్రజలు అనుకుంటున్నారు.

## ఐ ఏ ఎల్ బలోపేతానికి కృషి చేయాలి - మల్లేపల్లి ఆదిరెడ్డి



**నల్లగొండ, తెలంగాణ సేన:** రాబోయే రోజుల్లో నల్గొండ జిల్లాలో ఐఏఎల్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఐ ఏ ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో జరిగిన ఐఏఎల్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన భూమిక పోషించబోతున్న తరుణంలో ఆ విషయంపై న్యాయవాదులు అందరికీ అవగాహన కల్పించేందుకు ఐ ఏ ఎల్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలియజేశారు. ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న, మేడం మోహన్ రెడ్డి, గుర్ర వెంకటరెడ్డి, నజీరుద్దీన్, ఆవుల ప్రేమ్ సుందర్, సంద యాదయ్య, ఐలేష్, బరిగల వెంకటేష్, కే ఎన్ కుమార్, బరిగల నగేష్, పులి పాపయ్య, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తురకకాశలకు ప్రమాద బీమా గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**నూతన అధ్యక్షుడు కరీమ్ ను ఘన సన్మానం, రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 4 :** తురకకాశాలకు ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని, నూతన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలోని సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ ,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతు రానున్న రోజులు తురకకాశ లకు ప్రమాద బీమా గుర్తింపు కార్డు లొ ఇవ్వాలి అని డిమాండ్ చేసారు సందర్భంగా కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలొ జిల్లా అధ్యక్షులుషేక్ కరీం (పాము కుంట) ,జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిబ్ (మసీదు గూడెం), ఉపాధ్యక్షులు. మహమ్మద్ యాకూబ్ (మాసాయి పేట ),ప్రధాన కార్యదర్శి షేక్ జమాల్ (డి నాగారం) ,సహాయ కార్యదర్శి షేక్ అబ్దుల్ షరీఫ్ (శోభనాద్రిపురం ) కోశాధికారిగా కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు, సందర్భంగా కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు పలువురు కాశతురకలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి మీడియా తరఫున ఘన సన్మానం




**తనూర్/ జూలై 4/ (తెలంగాణ సేన న్యూస్) :** తానూర్: పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై షేక్ జూబెర్ కి స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విలేకరులు ఎస్సైకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రాంతంలోని శాంతి భద్రతల పరిరక్షణలో నూతన ఎస్సై మరింత కృషి చేయాలని ఆశిస్తున్నాం. ఎల్లప్పుడూ పోలీస్ శాఖకు మీడియా సంపూర్ణ సహకారం అందిస్తాం అని హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో ప్రముఖ మీడియా ప్రతినిధులు అబ్దుల్ రహేమాన్ (శుభ్ లాభ్), షేక్ శకీల్ (విజన్ ఆంధ్ర), లోఖండె పండిత్ (సూర్యదిశ), జిందంవార్ గణేష్ (సామా 6 టీవీ న్యూస్), వన్నేకర్ లక్ష్మీకాంత్ (నిజామాబాద్ సమాచార్) వైజ్నాథ్ అప్పా ( తెలంగాణా సేన) విజయ్ కుమార్ జొంద్లె.తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై షేక్ జూబెర్ మాట్లాడుతూ, మీడియా ఇచ్చిన ఈ గౌరవం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రజలకు న్యాయం అందించడంలో, నేర నియంత్రణలో పోలీస్-మీడియా పరస్పర సహకారం ఎంతో కీలకం అని పేర్కొన్నారు.ద

## ఉడతల పల్లిలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే



**చండూరు, తెలంగాణ సేన:** మండలంలోని ఉడతలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే 2025 లో భాగంగా గ్రామంలోని వివిధ ఇన్స్టిట్యూషన్, ఇంకుడుగుంతలు, మరియు స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లు ప్రజలకు మరుగుదొడ్లు వాడే విధానము పై అవగాహనా కల్పించారు, చెత్త సేకరణ, చెత్తను వేరు చేసే విధానము, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే పరిశీలకులు అశోక్ రెడ్డి గారు, స్వచ్ భారత్ మిషన్ కోర్డినేటర్ నల్లగొండ మొయినుద్దీన్ గారు,శ్రీ బి. యాదగిరి %వీణా% చండూరు గారు, శ్రీ మాధవరెడ్డి %వీూా% చండూరు గారు,గ్రామ ప్రత్యేక అధికారి శ్రీ వి. నర్సింహా గారు పంచాయితీ కార్యదర్శి, గ్రామ స్థాయి అధికారులు పాల్గొనటం జరిగింది.

## చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**తెలంగాణ సేన :** గ్రామ కమిటీ అధ్యక్షుల మరియు క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కు విచ్చేసిన ఏఐసీసీ అధ్యక్షుడు గౌరవ శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారికి స్వాగతం సుస్వాగతం పలుకుతూ ములుగు నియోజకవర్గ మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు నియోజకవర్గ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ సూచనల మేరకు... గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటెశ్వర్లు నేతృత్వంలో జేజేలు పలుకుతూ... కార్యకర్తలను చలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కు తరలించారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు , మండల యూత్ నాయకులు సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా విభాగం యువజన నాయకులు తరలి వెళ్లారు.

## హుజురాబాద్ నుండి ఛలో హైదరాబాద్‌కు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు




**తెలంగాణ సేన హుజరాబాద్ ప్రతినిధి జూలై 04 :** "జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! కార్యక్రమానికి భాగంగా, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు శుక్రవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఘనంగా సాగింది.ఈ నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు,హుజురాబాద్ మండలంతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు "జై కాంగ్రెస్%ౌ% జై జై కాంగ్రెస్"అనే నినాదాలతో కార్యక్రమ ప్రాంగణాన్ని ఉద్వేగభరితంగా మార్చారు.కార్యక్రమంలో పార్టీ విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం వంటి అంశాలపై నేతలు ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ పునరుద్ధానానికి ఈ కార్యక్రమం ఒక కొత్త దిశగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## కమలాపురం నుండి చలో హైదరాబాద్ కు బారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు..




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 04 :** హైదరాబాదు ఎల్బి స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ కార్గే గారు హాజరవుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సభకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు బయలుదేరగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి ,పోడేటి బిక్షపతి ,తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, కెత్తెరవి, విష్ణుదాసు వంశీధర్ రావు గట్టు శ్రీధర్ గౌడ్ తదితరులు జెండా ఊపి ప్రారంభించడమైనది .ఇట్టి కార్యక్రమంలో గూడెపు మొగిలయ్య బాలపురి కనకరత్నం తాటిపాముల రాములు పెరుమాండ్ల పరుశరాములు శనిగరపు రమేష్ మాట్ల రాజేష్ పల్లె సమ్మిరెడ్డి చిలువేరు రవీందర్ కూచన నర్సింగ్గం డాక్టర్ యుగంధర్ డాక్టర్ రాజు వంటకాల రాజిరెడ్డి భాష బోయిన రమేష్ ఐకెపి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఎల్ ఎస్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక బాక్స్ క్రికెట్ గ్రౌండ్ లో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు మొత్తం 12 క్రికెట్ టీంలు పాల్గొనగా క్రికెట్ టోర్నీని ప్రారంభించిన గజ్వేల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమున్నయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు సారీరా దృఢత్వం కలుగుతుందని, రెండు రోజులు నిర్వహించే క్రికెట్ టోర్నీ నిర్వాహకులను అభినందించారు, వెల్నెస్ హాస్పిటల్ యాజమాన్యం వారికి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా వెల్లేస్ హాస్పిటల్ వారు మాట్లాడుతూ, అన్ని రకాల వైద్య సౌకర్యాలకు వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ అందుబాటులో ఉందని అన్నారు, మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు దోహదపడతాయని రెండు రోజులు గజ్వేల్ లో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్ యాజమాన్యం వీపీ జీ ఎస్ రెడ్డి, జి ఎం టి ఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోజుకి రెండు ఖర్జూరాలు తింటే ఇన్ని లాభాలా..? ఇది తెలిస్తే వెంటనే మొదలు పెట్టేస్తారు






డ్రై ఫ్రూట్స్‌లో ఖర్జూరానికి ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఈ ఖర్జూరాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. ఖర్జూరాలు కమ్మటి రుచితో పాటు ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడైనా శక్తి కోల్పోయినట్లు, నీరసంగా అనిపిస్తే ఒక్క ఖర్జూరం తిన్నా.. వెంటనే ఎనర్జీ వచ్చిన అనుభూతి కలుగుతుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి ముఖ్యంగా ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ 6 లలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో కొలెస్ట్రాల్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫినాలిక్ యాసిడ్ చాలా తక్కువ. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండడం వల్ల ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, హృదయ నాళ వాపుని తగ్గిస్తుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి ముఖ్యంగా ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ 6 లలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో కొలెస్ట్రాల్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫినాలిక్ యాసిడ్ చాలా తక్కువ. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండడం వల్ల ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, హృదయ నాళ వాపుని తగ్గిస్తుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

1 / 5

రోజూ ఖర్జూరం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలని సులభం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి చాలా మంచిది. కరిగే ఫైబర్ ఇందులో ఉండడం వల్ల కడుపులో మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఆరోగ్యకరమైన గట్ సూక్ష్మజీవులని నిర్వహిస్తుంది. రోజూ ఖర్జూరం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలని సులభం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి చాలా మంచిది. కరిగే ఫైబర్ ఇందులో ఉండడం వల్ల కడుపులో మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఆరోగ్యకరమైన గట్ సూక్ష్మజీవులని నిర్వహిస్తుంది.

2 / 5

రోజుకి రెండు ఖర్జూరాలను తినటం వల్ల అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఖర్జూరం తినటం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు మీ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అంజీరా, బాదం వంటి ఇతర పండ్లతో పోలిస్తే, ఖర్జూరంలో అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది. రోజుకి రెండు ఖర్జూరాలను తినటం వల్ల అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఖర్జూరం తినటం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు మీ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అంజీరా, బాదం వంటి ఇతర పండ్లతో పోలిస్తే, ఖర్జూరంలో అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది.

3 / 5రోజూ ఖర్జూరం తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. ఖర్జూరాలని రోజూ తీసుకుంటే ఐరన్ కంటెంట్ పెరిగి రక్తహీనతని దూరం చేస్తాయి. కానీ, ఇతర ఆహారాలతో పోలిస్తే, ఖర్జూరాలు



తక్కువ గ్లైసెమిక్ సూచికని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీన్ని తక్కువ పరిమాణంలోనే తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. రోజూ ఖర్జూరం తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. ఖర్జూరాలని రోజూ తీసుకుంటే ఐరన్ కంటెంట్ పెరిగి రక్తహీనతని దూరం చేస్తాయి. కానీ, ఇతర ఆహారాలతో పోలిస్తే, ఖర్జూరాలు తక్కువ గ్లైసెమిక్ సూచికని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీన్ని తక్కువ పరిమాణంలోనే తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.

4 / 5

మెదడు పనితీరును మెరుగుపరచడంలో రోజూ ఖర్జూరం తినడం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. మెదడు పనితీరును మెరుగుపరచడంలో రోజూ ఖర్జూరం తినడం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభించడమే కాకుండా, ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## ఒక్క గ్లాసు మీ జీవితాన్ని మార్చగలదు.. ఉదయాన్నే మీ రోజును ఇలా ప్రారంభిస్తే.. ఒంట్లో వ్యాధులన్నీ పరార్..!






చాలా మంది ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీళ్లు తాగుతారు. ఈ అలవాటు చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే కాస్త వేడి నీటిని తాగడం వల్ల శరీరంలో అనేక మార్పులు జరుగుతాయని అంటున్నారు. నిజంగానే ఇలా పరగడుపునే గోరువెచ్చటి నీళ్లు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల మీ కడుపు పూర్తిగా శుభ్రపడుతుంది. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో వేడి నీళ్లు తాగడం వల్ల రక్తనాళాలు చురుగ్గా మారి శరీరమంతటా రక్త సరఫరా వేగవంతమవుతుందని నిపుణులు అంటున్నారు. దీంతో శరీర భాగాల పనితీరు మరింత మెరుగుపడుతుంది. గుండె జబ్బులు రాకుండా ఉంటుంది. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల మీ కడుపు పూర్తిగా శుభ్రపడుతుంది. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో వేడి నీళ్లు తాగడం వల్ల రక్తనాళాలు చురుగ్గా మారి శరీరమంతటా రక్త సరఫరా వేగవంతమవుతుందని నిపుణులు అంటున్నారు. దీంతో శరీర భాగాల పనితీరు మరింత మెరుగుపడుతుంది. గుండె జబ్బులు రాకుండా ఉంటుంది.

1 / 5

గోరు వెచ్చని నీళ్లు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. శరీరం నిర్విషీకరణకు సహాయపడుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. గోరు వెచ్చని నీళ్లు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. శరీరం నిర్విషీకరణకు సహాయపడుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది.

2 / 5

చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ఆహారం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తాయని తెలిపారు. ఇంకా వేడి నీళ్లు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయని.. ఫలితంగా జీర్ణప్రక్రియ ఆరోగ్యంగా మారి అధిక కేలరీలను ఖర్చు చేస్తాయని వివరించారు. ఇదే కాకుండా కడుపు నిండిన భావనను కలిగించి.. ఆహారం తీసుకునే మోతాదును తగ్గిస్తాయన్నారు. చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ఆహారం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తాయని తెలిపారు. ఇంకా వేడి నీళ్లు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయని.. ఫలితంగా జీర్ణప్రక్రియ ఆరోగ్యంగా మారి అధిక కేలరీలను ఖర్చు చేస్తాయని వివరించారు. ఇదే కాకుండా కడుపు నిండిన భావనను కలిగించి.. ఆహారం తీసుకునే మోతాదును తగ్గిస్తాయన్నారు.

3 / 5

శరీరం లోపలి నుండి శుభ్రపరచబడుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఉదయాన్నే వేడి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరాన్ని హైడ్రేట్రెడ్?గా ఉంచుతుంది. దీంతో ముఖంపై మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు. శరీరం లోపలి నుండి శుభ్రపరచబడుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఉదయాన్నే వేడి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరాన్ని హైడ్రేట్రెడ్?గా ఉంచుతుంది. దీంతో ముఖంపై మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు.

4 / 5

వేడి నీరు రక్త నాళాలను విస్తరిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు రక్తపోటును నియంత్రిస్తుంది. బరువు తగ్గాలనుకుంటే గోరువెచ్చని నీరు సహాయపడుతుంది. కేలరీలు వేగంగా ఖర్చవుతాయి. సైనస్ సమస్యకు చెక్ పెడుతుంది. వేడి నీరు రక్త నాళాలను విస్తరిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు రక్తపోటును నియంత్రిస్తుంది. బరువు తగ్గాలనుకుంటే గోరువెచ్చని నీరు సహాయపడుతుంది. కేలరీలు వేగంగా ఖర్చవుతాయి. సైనస్ సమస్యకు చెక్ పెడుతుంది.

## పాలకు అశ్వగంధ తోడైతే.. బలం డబుల్ అవుద్ది..! వారానికి మూడు సార్లు చాలు..!



ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానం ఉన్న అశ్వగంధ దినచర్యలో భాగం చేస్తే శక్తి, ఆరోగ్యం రెండూ మెరుగవుతాయి. ఇది శరీరానికి బలం, మానసిక ప్రశాంతత ఇవ్వడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పాలలో కలిపి తాగితే నిద్రలేమి, ఒత్తిడి, అలసట, నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న ఔషధాలలో అశ్వగంధ ఒకటి. దీనిని ఇండియన్ జిన్సెంగ్ అని కూడా అంటారు. శరీరానికి శక్తినిచ్చే శక్తివంతమైన ఔషధంగా దీనిని వర్ణిస్తారు. ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాదు.. మానసిక ప్రశాంతతను కూడా ఇస్తుంది. అశ్వగంధ పొడిని ప్రతి రోజు పాలలో కలిపి తాగడం వల్ల ఆశ్చర్యకరమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఉదయం లేదా రాత్రి వేళ కొద్దిగా అశ్వగంధ చూర్ణాన్ని తీసుకుని ఒక గ్లాసు వేడి పాలలో కలిపి తాగితే శరీరానికి బలం, శక్తి వస్తాయి. అశ్వగంధలో ఉండే ఔషధ గుణాలు శరీరంలోని ఎముకలు, కండరాలను బలపరిచేలా పని చేస్తాయి. శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారు, వ్యాయామం చేసే వారు దీనిని తీసుకుంటే శరీర బలాన్ని సులభంగా పెంచుకోవచ్చు. ఇది శక్తినిచ్చే టానిక్ లా పని చేస్తుంది. తీవ్రమైన శారీరక నొప్పులు, వాపులతో బాధపడే వారికి అశ్వగంధను పాలలో కలిపి తాగడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఇది సహజమైన యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కండరాలు అలసిపోయినప్పుడు.. శరీర భాగాల్లో నొప్పులు వచ్చినప్పుడు ఇది సహాయపడుతుంది. రాత్రిపూట అశ్వగంధ చూర్ణాన్ని వేడి పాలలో కలిపి తాగడం ద్వారా మెదడు ప్రశాంతంగా మారి కంటినిండా నిద్ర రావడానికి సహాయపడుతుంది. నిద్రలేమి వల్ల బాధపడే వారికి ఇది ఒక ప్రకృతి సిద్ధమైన చికిత్సగా చెప్పుకోవచ్చు. నిద్ర సరిగా లేకపోతే ఒత్తిడి పెరుగుతుంది. అలాంటప్పుడు అశ్వగంధ గొప్ప ఉపశమనం ఇస్తుంది. అశ్వగంధ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ లాంటి సమస్యలపై మంచి ప్రభావం చూపుతుంది. రోజూ దీనిని తీసుకోవడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది, ధ్యాస పెరుగుతుంది. శరీరంలో శక్తి తక్కువగా ఉందని అనిపించేవారు అశ్వగంధను తీసుకుంటే కొత్త ఉత్సాహాన్ని పొందుతారు. ఇది నరాలు, కండరాల్లోకి జీవశక్తిని నింపుతుంది. శ్రమించిన తర్వాత వచ్చే అలసటను దూరం చేస్తుంది. అశ్వగంధ అనేది శరీరానికి బలాన్ని, మనస్సుకు ప్రశాంతతను ఇవ్వగల ప్రకృతిసిద్ధమైన ఔషధం. పాలలో కలిపి తాగడం ద్వారా ఇది నిద్ర, నొప్పులు, మానసిక సమస్యలు, శక్తిలేమి వంటి అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపిస్తుంది. అయితే దీనిని ఉపయోగించే ముందు వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

## ఊడిపోయిన జుట్టుని తిరిగి మొలిపించే మ్యాజిక్ సీడ్స్.. ఇలా వాడితే హెయిర్ కలర్ తో పనిలేదు..



నూనెను మీ జుట్టుకు క్రమం తప్పకుండా అప్లై చేయడం వల్ల మీ జుట్టు త్వరలోనే సహజంగా నల్లగా మారుతుంది. నల్ల జీలకర్ర నూనె మిశ్రమాన్ని మీ తలకు పట్టించి, ఒక రోజంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం శుభ్రమైన నీటితో మీ తలను బాగా కడగాలి. ఇది మీ జుట్టును నల్లగా చేయడమే కాకుండా, మందంగా, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఇది మీ జుట్టు రాలకుండా కంట్రోల్ చేస్తుంది. నేటి ఆధునిక యుగంలో అభివృద్ధితో పాటు, అస్తవ్యస్థమైన జీవనశైలి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. నేటి బిజీ జీవితం కారణంగా చిన్న వయసులోనే ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. జుట్టు రాలడం, బట్టతల, నెరిసిపోయిన జుట్టు వంటి సమస్యలు ఎక్కువ మందిని వేధిస్తున్నాయి. అయితే, జుట్టు పెరుగుదలకు మార్కెట్లో అనేక రకాల నూనెలు అందుబాటులో ఉన్నాయి. కానీ, అవన్నీ కెమికల్ ఆధారితమైనవి. దాంతో జుట్టు రాలడానికి కారణమవుతాయి, జుట్టు ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయి. దీనికి పరిష్కారంగా కొబ్బరి నూనె అద్భుతాలు చేస్తుంది. ముఖ్యంగా మీరు కొబ్బరి నూనెతో కొన్ని పదార్థాలను కలిపి రాసుకున్నప్పుడు, అది మీ జుట్టును వేర్ల నుండి నల్లగా మారుస్తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం కొబ్బరి నూనె జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. కొబ్బరి నూనెలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి కొబ్బరి నూనె ఉత్తమ ఔషధమని నిపుణులు అంటున్నారు. ఇది చుండ్రుకు, తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి ఒక అద్భుత నివారణగా పనిచేస్తుంది. ముఖ్యంగా, నల్ల జీలకర్రను కొబ్బరి నూనెతో కలిపి రాయడం వల్ల జుట్టు మూలాల నుండి నల్లగా మారుతుంది. నల్ల జీలకర్రను తక్కువ మంట మీద వేయించి, ఒక కప్పు కొబ్బరి నూనె వేసి తక్కువ మంట మీద వేడి చేయాలి. ఈ నూనె బాగా మరిగించి చల్లార్చుకోవాలి. ఇలా తయారు చేసుకున్న కొబ్బరి నూనె రాత్రి పడుకునే ముందు జుట్టుకు రాసి మసాజ్ చేయండి. ఈ నూనెను మీ జుట్టుకు క్రమం తప్పకుండా అప్లై చేయడం వల్ల మీ జుట్టు త్వరలోనే సహజంగా నల్లగా మారుతుంది. నల్ల జీలకర్ర నూనె మిశ్రమాన్ని మీ తలకు పట్టించి, ఒక రోజంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం శుభ్రమైన నీటితో మీ తలను బాగా కడగాలి. ఇది మీ జుట్టును నల్లగా చేయడమే కాకుండా, మందంగా, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఇది మీ జుట్టు రాలకుండా కంట్రోల్ చేస్తుంది.

## గుమ్మడి గింజలు ఎక్కువగా తింటున్నారా..? ఇలాంటి సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు మరీ..!




గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి. గుమ్మడి గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. అందుకే వీటిని రెగ్యులర్‌గా మనం డైట్‌లో యాడ్ చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా మన ఆరోగ్యానికి, శరీరానికి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిది. అయితే, ఏదైనా సరే అతిగా తినటం వల్ల అనర్థాలకు దారితీస్తుందని మనందరికీ తెలిసిందే.. గుమ్మడి గింజల విషయంలో కూడా అంతే. గుమ్మడి గింజల్ని ఎక్కువగా తినటం వల్ల తీవ్ర సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. గుమ్మడి గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువగా తినటం వల్ల తీవ్రమైన కడుపు నొప్పి, విరేచనాలు కలిగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుమ్మడి గింజలు కొంతమందిలో బరువు పెరగడానికి కారణం అవుతాయి. మరికొంత మందిలో ఇవి అలెర్జీలను కూడా కలిగిస్తాయని చెబుతున్నారు. గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి.

ఊడిపోయిన జుట్టుని తిరిగి మొలిపించే మ్యాజిక్ సీడ్స్.. ఇలా వాడితే
తల్లి ప్రేమకు నిలువెత్తు నిదర్శనం.. కుమార్తెకు కిడ్నీ దానం చేసిన
రోజుకి రెండు ఖర్జూరాలు తింటే ఇన్ని లాభాలా..? ఇది తెలిస్తే వెంటనే
ఒక్క గ్లాసు మీ జీవితాన్ని మార్చగలదు.. ఒంట్లో వ్యాధులన్నీ పరార్..!

అయితే, వీటిని సరైన పద్ధతిలో తిన్నప్పుడు మాత్రమే వాటి పూర్తి ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజలను సలాడ్, గ్రానోలా బార్‌లు, స్మూతీలు వంటి వంటకాలలో చేర్చుకుని తీసుకొచ్చు. లేదంటే దొరగా వేయించుకుని కూడా తీసుకొవచ్చు అంటున్నారు.

## తరచుగా విద్యుత్ కోతలు జరుగుతుంటే ఫ్రిడ్జ్ లో ఈ వస్తువులు పొరపాటున కూడా పెట్టవద్దు.. ఎందుకంటే



వేసవి వచ్చిందంటే చాలు చాలా ప్రాంతాల్లో తరచుగా విద్యుత్ కోతలు జరుగుతూ ఉంటాయి. ఇలా విద్యుత్ కోత ఉండే ప్రదేశంలో ఎవరైనా నివసిస్తుంటే.. ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేసేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. తరచుగా విద్యుత్ కోతల కారణంగా, రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రత మారుతూ ఉంటుంది. అందువలన ఫ్రిడ్జ్ లో పెట్టిన కొన్ని రకాల వస్తువులు చెడిపోతాయి. కనుక తరచుగా కరెంటు పోయినప్పుడు రిఫ్రిజిరేటర్‌లో ఏ వస్తువులను నిల్వ చేయకూడదో ఈ రోజు తెలుసుకుందాం? మన ఇళ్లలో మనం రోజువారీ అవసరాలకు పూర్తిగా ఆధారపడే వాటిలో రిఫ్రిజిరేటర్ ఒకటి. అది మిగిలిపోయిన ఆహారం కావచ్చు, పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు కావచ్చు లేదా కూరగాయలు, పండ్లు కావచ్చు. మనం రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం ద్వారా ప్రతిదీ చాలా కాలం పాటు సురక్షితంగా ఉంచడానికి ప్రయత్నిస్తాము. అయితే ఎవరైనా తరచుగా విద్యుత్తు సరఫరా నిలిచిపోయే ప్రాంతంలో నివసిస్తుంటే.. కొంచెం జాగ్రత్తగా ఉండాలి. తరచుగా విద్యుత్ కోతల కారణంగా.. రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రత స్థిరంగా ఉండదు. దీని కారణంగా రిఫ్రిజిరేటర్ లోపల ఉంచిన వస్తువులు త్వరగా చెడిపోతాయి. కరెంటు వస్తూ పోతూ ఉంటే.. రిఫ్రిజిరేటర్ పదే పదే చల్లగా, వేడిగా మారుతుంది. దీని కారణంగా కొన్ని ఆహార పదార్థాలు త్వరగా కుళ్ళిపోవడం ప్రారంభమవుతాయి. వాటిలో హానికరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. అపుడు ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. ఒకొక్కసారి ఇతర తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. కనుక పదే పదే కరెంటు పోతుంటే.. మీరు ఏ వస్తువులను ఫ్రిజ్‌లో ఉంచకూడదో తెలుసుకుందాం. పాలు, పాల ఉత్పత్తులు పాలు, పెరుగు, జున్ను , పాల క్రీమ్ వంటి పాల ఉత్పత్తులు చాలా త్వరగా చెడిపోతాయి. రిఫ్రిజిరేటర్ తగినంత చల్లగా లేనప్పుడు.. ఈ వస్తువులలో బ్యాక్టీరియా చాలా త్వరగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వీటిని తినడం వలన కడుపు నొప్పి, వాంతులు-విరేచనాలు లేదా ఫుడ్ పాయిజనింగ్ సంభవించవచ్చు.

# ఎలక్ట్రానిక్స్, ఈవీలకు తిప్పలు



దేశీయ ఆటోమొబైల్, ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు), క్లీన్ ఎనర్జీ తదితర రంగాలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. రేర్ ఎర్త్ మెటల్స్ (అరుదైన లోహాల) ఉత్పత్తుల ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడమే ఇందుకు కారణం.దిగుమతులు నిలిచిపోవడంతో భారత పారిశ్రామిక వర్గాల్లో ఆందోళన

**మయన్మార్ నుంచి ముడి ఖనిజాలు దిగుమతి చేసుకునేందుకు అవకాశం**

హైదరాబాద్, జూలై 2 (నమస్తే తెలంగాణ): దేశీయ ఆటోమొబైల్, ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు), క్లీన్ ఎనర్జీ తదితర రంగాలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. రేర్ ఎర్త్ మెటల్స్ (అరుదైన లోహాల) ఉత్పత్తుల ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడమే ఇందుకు కారణం. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న చైనా మార్కెట్‌లో తన గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తుండటంతో దేశీయ పరిశ్రమలకు మరో ప్రత్యామ్నాయం కనిపించడంలేదు.స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, రక్షణ సామగ్రి, విండ్ టర్బైన్ల తయారీతోపాటు విస్తృతశ్రేణి హైటెక్, క్లీన్ ఎనర్జీ తదితర రంగాలకు రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులు ఎంతో కీలకం. ఈ లోహాల తయారీకి ఉపయోగించే ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్, సరఫరాలో అగ్రగామిగా ఉన్న చైనా.. ప్రపంచ మార్కెట్‌లో దాదాపు 90% వాటా కలిగి ఉన్నది. గత కొన్నేండ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు వాహనాల వాడకం, గ్రీన్ ఎనర్జీ తయారీ అధికమవడంతో రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు గిరాకీ విపరీతంగా పెరిగింది.దీంతో ప్రపంచమంతా తమపైనే ఆధారపడుతున్నదని తెలుసుకున్న చైనా ఇటీవల ఆ ఉత్పత్తుల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఫలితంగా ప్రపంచమంతటా ఈవీ, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. అయితే, రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల్లో చైనా గుత్తాధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా తదితర దేశాలు తమ ప్రాంతాల్లో సొంతంగా అరుదైన ఖనిజాల మైనింగ్‌ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాయి.

**నిరుడు 700 టన్నుల దిగుమతులు**

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల కోసం మన దేశంలోని పరిశ్రమలు పూర్తిగా చైనా పైనే ఆధారపడుతున్నాయి. 2024-25లో సుమారు 30 మిలియన్ డాలర్ల విలువైన 700 టన్నుల ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ఈవీ, గ్రీన్ ఎనర్జీ, కన్స్యూమర్ గూడ్స్ తదితర పరిశ్రమలకు ఏటేటా చైనా నుంచి దిగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. కానీ, పెట్రో ఉత్పత్తుల మాదిరిగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు ప్రపంచంలో మరో ప్రత్యామ్నాయం లేకపోవడం, దీన్ని అదునుగా చేసుకుని చైనా ఒక్కసారిగా ఆంక్షలు అమల్లోకి తేవడంతో దేశీయ పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి.

**ఆ ఉత్పత్తులను మనమూ తయారు చేయగలం**

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులను తయారుచేసే సామర్థ్యం తమకు ఉన్నదని ప్రభుత్వ రంగంలోని ఐఆర్ఈఎల్‌తోపాటు మిడ్‌వెస్ట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, ఎంటెల్లస్ ఇండస్ట్రీస్ తదితర సంస్థలు ఇప్పటికే భారీ పరిశ్రమల శాఖకు తెలియజేశాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం ఓవైపు దేశీయంగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీపై దృష్టి పెడుతూనే మరోవైపు వాటి ఎగుమతులపై ఆంక్షలు సడలించేలా చైనాను ఒప్పించేందుకు దౌత్యపరంగా కృషిచేస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.

**మయన్మార్ నుంచి చైనాకు ముడి ఖనిజాలు**

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీ కోసం చైనా ఎక్కువగా మయన్మార్ నుంచి ముడి ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నది. అలా 2023లో 42 వేల మెట్రిక్ టన్నుల ముడిసరుకును దిగుమతి చేసుకున్నట్టు సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన సెంట్రల్ మినరల్స్ సెక్యూరిటీ ప్రోగ్రామ్ వర్గాలు చెప్తున్నాయి. ఇదే విధంగా మనం కూడా మయన్మార్ నుంచి రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన ముడి ఖనిజాలను దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆ వర్గాలు కోరుతున్నాయి.

# పెరిగిన సిమెంట్ ధరలు..

స్తాపై రూ.50 వద్దన సిమెంట్ ధరలు మళ్లీ పెరిగాయి. గడిచిన నెలలో బస్తా సిమెంట్ ధర రూ.50 చొప్పున పెరిగింది. దీంతో గత నెలలో 50 కిలోల బరువు కలిగిన సిమెంట్ బస్తా ధర రూ.50 అధికం కావడంతో రూ.360కి చేరుకున్నట్లు దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. సిమెంట్ ధరలు మళ్లీ పెరిగాయి. గడిచిన నెలలో బస్తా సిమెంట్ ధర రూ.50 చొప్పున పెరిగింది. దీంతో గత నెలలో 50 కిలోల బరువు కలిగిన సిమెంట్ బస్తా ధర రూ.50 అధికం కావడంతో రూ.360కి చేరుకున్నట్లు దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. అలాగే సిమెంట్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 9 శాతం అధికమై 39.6 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకున్నట్లు తెలిపింది.ఉత్పత్తి వ్యయం తగ్గుముఖం పట్టడంతోపాటు బొగ్గు, పెట్‌కోక్, డీజిల్ ధరలు తగ్గడం కూడా సిమెంట్ తయారీ సంస్థలకు భారీ ఊరట లభించిందని, ముఖ్యంగా నిర్వహణ లాభాలు అంతకంతకు పెరిగాయని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో సిమెంట్ ధరలు ఏడు శాతం వరకు అధికమై రూ.360కి చేరుకున్నట్టు తెలిపింది. కానీ,




గతేడాది ఇదే నెలల్లో ధరలు 7 శాతం తగ్గాయి.

**మరోసారి పెరిగే అవకాశం**


ప్రస్తుత నెలలోనే సిమెంట్ ధరలు పెంచడానికి సంస్థలు సిద్ధమవుతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం తెలంగాణలో బస్తా సిమెంట్ ధర రూ.310 మొదలుకొని రూ.350 గరిష్ఠ స్థాయిలో లభ్యమవుతున్నది. ఈ నెల 31 నుంచి బస్తా ధర మరో రూ.30 పెరిగే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి.ఈ ఏడాది ఏప్రిల్-మే నెలల్లో సిమెంట్ విక్రయాలు 8 శాతం పెరిగి 78.7 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకున్నది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిమెంట్ అమ్మకాలు 6-7 శాతం పెరిగి 480-485 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకునే అవకాశం ఉన్నదని ఇక్రా అంచనావేస్తున్నది.మెంట్ తయారీదారుల ఆపరేటింగ్ మార్జిన్లు 80-150 బేసిస్ పాయింట్లు పెరిగి 16.3-17.0 పాయింట్లకు చేరుకునే అవకాశాలున్నాయి.రాజకీయ అస్థిరతతో బొగ్గు, పెట్‌కోక్‌పై ఉత్పత్తి వ్యయం తగ్గుముఖం పట్టగా, డీజిల్ ధరలు యథాతథంగా కొనసాగాయి.ప్రస్తుత నెలలో బొగ్గు ధరలు 19 శాతం తగ్గి 100 డాలర్లకు పడిపోగా, పెట్‌కోక్ ధరలు 2 శాతం తగ్గాయి.

# అమెరికా మా బాస్ కాదు..




1971 నాటి యుద్ధ సమయంలో తెగేసి చెప్పిన ఇందిరాగాంధీ..! ఎ అది మార్చి, 1971.. పాకిస్థానీ నియంత పాలనకు వ్యతిరేకంగా విముక్తి పోరాటం సాగిస్తున్న బెంగాలీలపై పాకిస్థానీ సైన్యం ఆపరేషన్ సెర్చ్‌లైట్ పేరిట దారుణ మారణకాండ సాగిస్తున్న కాలం.. స్వతంత్ర బంగ్లాదేశ్ పోరాటానికి భారత ప్రభుత్వం అండగా నిలిచింది. పాకిస్థాన్‌తో సన్నిహితంగా ఉంటున్న అమెరికాకు ఇది నచ్చలేదు.అది మార్చి, 1971.. పాకిస్థానీ నియంత పాలనకు వ్యతిరేకంగా విముక్తి పోరాటం సాగిస్తున్న బెంగాలీలపై పాకిస్థానీ సైన్యం ఆపరేషన్ సెర్చ్‌లైట్ పేరిట దారుణ మారణకాండ సాగిస్తున్న కాలం.. స్వతంత్ర బంగ్లాదేశ్ పోరాటానికి భారత ప్రభుత్వం అండగా నిలిచింది. పాకిస్థాన్‌తో సన్నిహితంగా ఉంటున్న అమెరికాకు ఇది నచ్చలేదు. పాకిస్థాన్ అంతరంగిక వ్యవహారాలలో భారత జోక్యాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ భారత ప్రధాని ఇందిరా గాంధీకి లేఖ రాశారు. దీనికి దీటుగా జవాబిచ్చిన ఇందిరాగాంధీ 1971 నవంబర్‌లో అమెరికాను సందర్శించారు. వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌తో ఇందిరాగాంధీ భేటీ అయ్యారు. ఆ సందర్భంగా పాకిస్థాన్ వ్యవహారాల్లో భారతదేశ జోక్యాన్ని నిక్సన్ తీవ్రంగా నిరసించారు.'పాక్ వ్యవహారాల్లో జోక్యం మానుకోకుంటే భారత్‌కు తగిన గుణపాఠం చెబుతాం' అంటూ నిక్సన్ నేరుగా ఇందిరా గాంధీనే హెచ్చరించే ప్రయత్నం చేశారు. ఈ బెదిరింపులను ఏమాత్రం లెక్కచేయని ఇందిరా గాంధీ ఆయనకు అంతే దీటుగా సమాధానమిచ్చారు. 'భారత్ అమెరికాను ఓ మిత్రుడిగా చూస్తుందే తప్ప యజమానిగా కాదు. తన భవిష్యత్తును రచించుకునే సామర్థ్యం భారత్‌కు ఉంది. పరిస్థితులను బట్టి ఎవరితతో ఎలా వ్యవహరించుకోవాలో మాకు తెలుసు' అంటూ నిక్సన్‌కు సూటిగా, విస్పష్టంగా చెప్పి వైట్ హౌస్ నుంచి ఇందిర బయటకు వచ్చేశారు. వైట్‌హౌస్‌లో అధ్యక్షుడితో కలసి నిర్వహించాల్సిన సంయుక్త విలేకరుల సమావేశాన్ని సైతం ఇందిర బహిష్కరించారు. ఇందిరా గాంధీకి వీడ్కోలు పలికేందుకు కారు వద్దకు పరుగుత్తుకు వెళ్లిన విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్, 'మేడమ్ ప్రైమ్ మినిస్టర్. అధ్యక్షుడితో మాట్లాడేటప్పుడు కొంత సంయమనం పాటించాలని మీకు తెలియదా?' అని ప్రశ్నించారు. దీనికి ఇందిరాగాంధీ బదులిస్తూ, 'మీ అమూల్యమైన సలహాకు ధన్యవాదాలు. అభివృద్ధి చెందుతున్న దేశంగా మా వెన్నెముక నిటారుగా నిలబడి ఉంటుంది. అన్ని అరాచకాలను ఎదుర్కొనే వనరులు మాకు ఉన్నాయి. వేల మైళ్ల దూరం నుంచి ఏదో ఓ శక్తి పాలించే, తరచు నియంత్రించే రోజులు గతించాయని మేము నిరూపిస్తాం' అని కటువుగా చెప్పారు. ఇదే విషయాన్ని కిసింజర్ తన ఆత్మకథలో రాసుకున్నారు. మరోవైపు, భారత్‌ను బెదిరించేందుకు పాక్‌కు మద్దతుగా యూఎస్ఎస్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌ను బంగాళాఖాతానికి అమెరికా పంపింది. అయినా ఇందిర బెదరలేదు.కాగా, 1971 డిసెంబర్ 18న అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఇందిరా గాంధీకి ఒక లేఖ రాస్తూ, భారత్‌ను ఆసియా ఖండంలో ప్రధాన శక్తిగా అమెరికా గుర్తిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామిక ప్రభుత్వ ఉమ్మడి విలువలను తాము కూడా పంచుకుంటామని చెప్పారు. తమ రెండు గొప్ప దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినాలని తాను కోరుకోవడం లేదని పేర్కొన్నారు. ఆసియాలో సుస్థిరత కోసం తమ రెండు దేశాలు కలసి పనిచేసే రోజు వస్తుందని తాను ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. దక్షిణాసియాలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాల పట్ల తాను చింతిస్తున్నానని, త్వరలోనే సుస్థిరత నెలకొనగలదని ఆశిస్తున్నానని నిక్సన్ తెలిపారు. ఈ లేఖను బట్టి తనను ఢీకొన్న భారతదేశ ప్రధాని పట్ల అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఎలా తలొగ్గిందీ స్పష్టమవుతున్నది

# ఇండియన్ మార్కెట్స్ బౌన్స్ బ్యాక్.. డిఫెన్స్ రిలేటెడ్ స్టాక్స్ హవా..




భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ ఫుల్ జోష్ ప్రదర్శించాయి. ఈ ఉదయం మార్కెట్ గ్యాప్ అప్ అయి, వారంభాన్ని భారీ లాభాలతో స్టార్ట్ చేస్తే, రోజంతా దాదాపు అదే ఊపుని కొనసాగించాయి భారత మార్కెట్లు. ఇండియన్ మార్కెట్స్ బౌన్స్ బ్యాక్.. డిఫెన్స్ రిలేటెడ్ స్టాక్స్ హవా..×ఏప్రిల్ 29(సోమవారం)న దలాల్ స్ట్రీట్‌లో బుల్ ర్యాలీ తిరిగి కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత రెండు సెషన్‌ల నష్టాలను భర్తీ చేశాయి. ఐటీ మినహా రిలయన్స్ ఇండస్ట్రీస్ సహా అన్ని రంగాల హెవీవెయిట్ స్టాక్ లలో భారీగా కొనుగోళ్లు జరగడంతో నిఫ్టీ 24,300 పైకి తిరిగి చేరుకుంది.ఇవాళ భారత దేశీయ సూచీలు వారాన్ని(సోమవారం) సానుకూలంగా ప్రారంభించాయి. మంచి గ్యాప్ అప్ తో మార్కెట్లు మొదలయ్యాయి. అదే ఊపుని తర్వాత కూడా కొనసాగించాయి. ఒక దశలో నిఫ్టీ ఇంట్రాడేలో 24,350ని దాటింది. మార్కెట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,005.84 పాయింట్లు లేదా 1.27 శాతం పెరిగి 80,218.37 వద్ద ఉంది. నిఫ్టీ 289.15 పాయింట్లు లేదా 1.20 శాతం పెరిగి 24,328.50 వద్ద ఉంది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరగగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది.రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జెఎస్‌డబ్ల్యు స్టీల్ నిఫ్టీలో అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌యుఎల్ నష్టపోయాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య(ఇండియా - పాక్ వార్) రక్షణ సంబంధిత షేర్లను మదుపర్లు గణనీయంగా కొనుగోలు చేశారు. దీంతో మార్కెట్లో ఫుల్ జోష్ కనిపించింది. హెచ్ఏఎల్, బిఇఎల్ వరుసగా 5 శాతం, 3 శాతం పెరిగాయి. మెటల్, రియల్టీ, చమురు గ్యాస్, ఫార్మా, పిఎస్‌యు బ్యాంక్ 1-3 శాతం పెరిగాయి.

# హైదరాబాద్‌లో గుడ్‌వర్క్స్




కోవర్క్ దేశంలో ఆఫీసులు, కో-వర్కింగ్ సౌకర్యాలు సమకూర్చే ప్రముఖ సంస్థ 'గుడ్‌వర్క్స్ కోవర్క్' ఎక్తా గ్రూప్ భాగస్వామ్యంతో హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్, జూలై 2(నమస్తే తెలంగాణ): దేశంలో ఆఫీసులు, కో-వర్కింగ్ సౌకర్యాలు సమకూర్చే ప్రముఖ సంస్థ 'గుడ్‌వర్క్స్ కోవర్క్' ఎక్తా గ్రూప్ భాగస్వామ్యంతో హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మొత్తం 1.50 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రీమియం గ్రేడ్-ఏ ఆఫీస్ స్థలాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది.'జీసీసీలకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా మారింది. ఇందులో మేము కూడా భాగస్వాములం అవుతున్నాం' అని గుడ్‌వర్క్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో విశ్వాస్ ముదగల్ తెలిపారు. గుడ్‌వర్క్స్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌తోపాటు విశాఖపట్నం, విజయవాడల్లో కూడా ఆఫీస్ స్పేస్‌ను విస్తరించనున్నట్లు ఎక్తా గ్రూపు సీఎండీ శ్రీనివాస మూసాని తెలిపారు. ప్రస్తుతం బెంగళూరుతో పాటు ఇతర మెట్రో నగరాల్లో గుడ్‌వర్క్స్ 8 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను నిర్వహిస్తుండగా, హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న రెండు కేంద్రాలతో ఇది 10 లక్షల చదరపు అడుగులకు చేరుకోనున్నది.

# క్షేమాతో కరూర్ వైశ్యా జట్టు




ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంక్.. క్షేమా జనరల్ ఇన్సూరెన్స్‌తో ఓ వ్యూహాత్మక బ్యాంకస్యూరెన్స్ అలయెన్స్‌ను ఏర్పాటు చేసింగ్రామీణ కస్టమర్ల కోసం ఓ ప్రత్యేక బీమా ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంక్.. క్షేమా జనరల్ ఇన్సూరెన్స్‌తో ఓ వ్యూహాత్మక బ్యాంకస్యూరెన్స్ అలయెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంత కస్టమర్లకు బహుళ ప్రయోజన బీమా ప్రొడక్ట్ 'క్షేమా కిసాన్ సాథి'ని అందిస్తారు. కాగా, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కరూర్ వైశ్యా బ్యాంక్‌కున్న బలమైన నెట్‌వర్క్‌కు.. ఆధునిక సాంకేతికతతో బీమా పరిష్కారాలను అందించే క్షేమా తోడవడంతో అటు ఇన్సూరెన్స్ విక్రయాలు, ఇటు పాలసీదారులకు ప్రయోజ

నాలు పెరుగుతాయన్న విశ్వాసాన్ని ఇరు సంస్థలు వ్యక్తం చేస్తున్నాయి.'గ్రామీణ ప్రాంతాల్లో బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ కలిగిన మేము.. మా కస్టమర్లు రోజూ ఎదుర్కొనే సవాళ్లను అర్థం చేసుకోగలం. అందుకే క్షేమా కిసాన్ సాథితో కేవలం బీమా సదుపాయాన్నే కాదు.. పాలసీదారులకు ప్రశాంతతను కూడా అందిస్తున్నాం' అని కరూర్ వైశ్యా బ్యాంక్ ఎండీ, సీఈవో రమేశ్ బాబు విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే 'కరూర్ వైశ్యా బ్యాంక్ ఖాతాదారులకు పంట బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా రెండూ అందుతాయి. క్షేమా కిసాన్ సాథి బీమాను లక్షలాది గ్రామీణ కుటుంబాలను, వ్యవసాయ ఆంత్రప్రెన్యూర్స్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా రూపొందించాం' అని క్షేమా జనరల్ ఇన్సూరెన్స్ చైర్మన్ నట్రాజ్ అన్నారు.

# జీ-15 గ్రేడ్ మాకొద్దు..



బొగ్గును తిరస్కరిస్తున్న థర్మల్ ప్లాంట్లు సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న జీ-15 గ్రేడ్ బొగ్గును థర్మల్ ప్లాంట్లు తిరస్కరిస్తున్నాయి. ఈ బొగ్గు మాకొద్దు బాబోయ్ అంటున్నాయి. జీ-14 గ్రేడ్ బొగ్గుదీ ఇదే పరిస్థితి. బొగ్గు గ్రాస్ క్యాలరిఫిక్ విలువ 2,800-3,100 మధ్య ఉంటే జీ-15 గ్రేడ్‌గా, 3,100-3,400గా ఉంటే జీ-14 గ్రేడ్‌గా పరిగణిస్తారు. గ్రేడ్ మాకొద్దు.. సింగరేణి బొగ్గును తిరస్కరిస్తున్న థర్మల్ ప్లాంట్లుజీ-14 గ్రేడ్ కోల్‌పైనా విముఖత.. నాణ్యత లేమి కారణం

**హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ)** : సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న జీ-15 గ్రేడ్ బొగ్గును థర్మల్ ప్లాంట్లు తిరస్కరిస్తున్నాయి. ఈ బొగ్గు మాకొద్దు బాబోయ్ అంటున్నాయి. జీ-14 గ్రేడ్ బొగ్గుదీ ఇదే పరిస్థితి. బొగ్గు గ్రాస్ క్యాలరిఫిక్ విలువ 2,800-3,100 మధ్య ఉంటే జీ-15 గ్రేడ్‌గా, 3,100- 3,400గా ఉంటే జీ-14 గ్రేడ్‌గా పరిగణిస్తారు. ఈ తరహా బొగ్గు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉత్పత్తి అవుతున్నది. సత్తుపల్లిలోని జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, ఇల్లందులోని జేకే ఓసీ, సీఎస్‌పీ, కొత్తగూడెం, మణుగూరుల్లో ఈ రెండు గ్రేడ్ల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. రోజుకు సింగరేణి 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుండగా, 20 శాతం బొగ్గు ఈ రెండు గ్రేడ్లదే. అయితే తక్కువ నాణ్యతగల ఈ బొగ్గును థర్మల్ ప్లాంట్లు సరఫరా చేయవద్దంటున్నాయి.

**బొగ్గు సరఫరా నిలిపివేత..**

సింగరేణి బొగ్గును ఎక్కువగా థర్మల్ పాంట్లు వినియోగిస్తుంటాయి. బొగ్గు సరఫరాకు సింగరేణి పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. థర్మల్ ప్లాంట్లతో ఏదైతే గ్రేడ్ బొగ్గును సరఫరా చేస్తామని ఒప్పందం జరుగుతుందో.. అదే గ్రేడ్ బొగ్గును సరఫరా చేయాలి. ఇలా చేయలేని పక్షంలో థర్మల్ ప్లాంట్లకు సింగరేణి నష్టపరిహారం కూడా చెల్లించాలి. కాగా, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, థర్మల్ ప్లాంట్లు తిరస్కరణల మధ్య ఈ రెండు గ్రేడ్ల బొగ్గు సరఫరాను సింగరేణి నిలిపివేసింది. అయితే ఈ రెండు గ్రేడ్ల బొగ్గును జీ-5, జీ-6 గ్రేడ్ల బొగ్గులో మిక్సింగ్ చేస్తున్నారు. దీని ద్వారా బొగ్గు నాణ్యతను మెరుగుపరుస్తున్నారన్న ఆరోపణలున్నాయి.


# ఫోన్‌పే 13,000 కోట్ల ఐపీవో!

దేశీయ అతిపెద్ద ఫిన్‌టెక్ సంస్థ, డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే.. తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు వడివడిగా సిద్ధమవుతున్నది. రూ.13వేల కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా ఐపీవోకు రాబోతున్నట్టు సమా చారం. ఆగస్టులో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను సమర్పించే వీలుందంటున్నారు. దేశీయ అతిపెద్ద ఫిన్‌టెక్ సంస్థ, డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే.. తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు వడివడిగా సిద్ధమవుతున్నది. రూ.13వేల కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా ఐపీవోకు రాబోతున్నట్టు సమాచారం. ఆగస్టులో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను సమర్పించే వీలుందంటున్నారు. ఈ క్రమంలోనే పబ్లిక్ ఇష్యూ కోసం బ్యాంకర్లుగా కొటక్ మహీంద్రా క్యాపిటల్, జేపీమోర్గాన్ చేజ్, సిటీగ్రూప్, మోర్గాన్ స్టాన్లీలను నియమించుకున్నట్టు చెప్తున్నారు. అయితే కంపెనీ వర్గాలు మాత్రం దీనిపై స్పందించడం లేదు.ఇక ఈ వాల్‌మార్ట్ గ్రూప్ సంస్థ చివరిసారిగా రూ.7,021 కోట్ల నిధులను సమీకరించింది. అప్పుడు రూ.లక్ష కోట్లుగా సంస్థ విలువను లెక్కగట్టారు. 2016లో ఫోన్‌పే మొదలైంది. అప్పట్నుంచి ఇప్పటిదాకా రూ.18,000 కోట్ల నిధులను సేకరించినట్టు తెలుస్తున్నది. 61 కోట్లకుపైగా నమోదిత యూజర్లు, 4 కోట్లకుపైగా వ్యాపారులు దీన్ని వినియోగిస్తున్నారు. 2023-24లో సంస్థ ఏకీకృత నికర లాభం రూ.197 కోట్లుగా ఉన్నది. ఆదాయం రూ.5,064 కోట్లుగా నమోదైంది.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శనివారం 05 - 07 - 2025




## ఇది గమనించారా..
## పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.

## ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



## సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



## ఆ తేడా పట్టించుకోను.. ‘తమ్ముడు’తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: ‘చూసీ చూడంగానే’ తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. ‘మిడిల్‌క్లాస్ మెలొడీస్’లో సంధ్యగా, ‘స్వాతిముత్యం’లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ ‘తమ్ముడు’లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. “శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు ‘జాను’ సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి ‘తమ్ముడు’లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం” “హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. ‘బిగిల్’ తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు’ టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు” “సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని” “హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. ‘వర్ష బాగా పెర్ఫామ్ చేసింది’ అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం ‘కానిస్టేబుల్ కనకం’ వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్” అని చెప్పారు.



## హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ శ్రోఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332